ప్రజాశక్తి

సోమవారం 18 డిసెంబర్ 2023

8 పేజీలు



తూర్పుగోదావరి



కాకినాడ



కోనసీమ

కన్నీటి వీడ్కోలు



సాబ్జీ అంతిమయాత్ర



రోదిస్తున్న కుటుంబ సభ్యులు



నివాళులర్పిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు



ఎంఎల్‌ఐ ఐవి నివాళి



సిఐటియు జాతీయ ఉపాధ్యక్షులు బేబిరాణి నివాళి

ముగిసిన ఎంఎల్‌సి సాబ్జీ అంత్యక్రియలు

భారీగా తరలొచ్చిన ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షకులు

తరలొచ్చిన ప్రజాప్రతినిధులు, సంఘాల నేతలు

కలెక్టర్, జెసి, ఎస్‌పి, ఆర్‌డిఒ నివాళులు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి


యుటిఎఫ్ ముద్దుబిడ్డ, ఉద్యమ నేత ఎంఎల్‌సి షేక్ సాబ్జీ (57) అంత్యక్రియలు ఆదివారం ఏలూరులో ప్రభుత్వ లాంఛనాలతో ఘనంగా జరిగాయి. తమ నేతకు కడసారి వీడ్కోలు చెబుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికవర్గమంతా అంతా కన్నీరుమున్నీరైంది. ఎంపీ కోటగిరి శ్రీధర్, ఎంఎల్‌ఎ కొఠారు అబ్బాయిచౌదరి, ఎంఎల్‌సిలు కెఎస్.లక్ష్మణరావు, ఇళ్ల వెంకటేశ్వరరావు, కల్పలతారెడ్డి, మాజీ ఎంఎల్‌సి వి.సుబ్రమణ్యం, మేయర్ షేక్ నూర్జహన్, జనసేన నాయకులు రెడ్డి అప్పలనాయుడు, మాజీ మంత్రి, టిడిపి నాయకులు కెఎస్.జవహర్, జిల్లా, ఇతర జిల్లాల ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజాసంఘాల నాయకులు, జిల్లా కలెక్టర్ ప్రసన్నవెంకటేష్, జెసి లావణ్యవేణి, ఎస్‌పి మేరీప్రశాంతి, ఆర్‌డిఒ ఖాజావలీతోపాటు పలువురు జిల్లా ఉన్నతాధికారులు పెద్దఎత్తున తరలొచ్చి సాబ్జీ భౌతికకాయానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముస్లిం సంప్రదాయ పద్ధతిలో సాబ్జీ అంత్యక్రియలు సాగాయి. ఉదయం తొమ్మిది గంటలకు ఆశ్రం ఆసుపత్రి నుంచి సాబ్జీ భౌతికకాయాన్ని ప్రత్యేక వాహనంలో

ఏలూరులోని యుటిఎఫ్ కార్యాలయానికి తరలించారు. అక్కడ పలువురు నేతలు నివాళులర్పించారు. అనంతరం ప్రజల సందర్శనార్థం ఇండోర్ స్టేడియంకు తరలించారు. ఐ సెల్యూట్.. వుయ్ సెల్యూట్.. రెడ్ సెల్యూట్.. కామ్రేడ్ సాబ్జీకి అంటూ నినాదాలు మార్మోగాయి. సాధిద్దాం.. సాధిద్దాం.. సాబ్జీ ఆశయాలను అంటూ అక్కడికి వచ్చిన వారంతా చేసిన నినాదాలతో ఇండోర్ స్టేడియం దద్దరిల్లింది. భార్య

4లో..

'ఎప్పుడు కలిసినా ఆప్యాయంగా పలుకరించేవారు. ఏ కష్టం ఉందన్నా వెంటనే స్పందించేవారు.. ముందురోజు మాట్లాడాను.. ఆ ఉదయమే కలిశాను.. ఇంతలోనే ఘోరం జరిగిపోయింది' అంటూ తమ ఉద్యమనేత ఎంఎల్‌సి షేక్ సాబ్జీ భౌతికకాయాన్ని కడసారి చూసిన ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికవర్గమంతా కన్నీరుమున్నీరైంది. ఆదివారం ఏలూరులో సాబ్జీ అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో ఘనంగా ముగిశాయి. ఆయన్ని కడసారి చూసేందుకు ఉద్యోగ, కార్మిక, కర్షకులతోపాటు ఎంపీ, ఎంఎల్‌ఎ, ఎంఎల్‌సిలు, అధికారులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజాసంఘాల నాయకులు, ఇతర జిల్లాల నుంచి సైతం తరలొచ్చి నివాళు లర్పించారు. తమ నేత భౌతికకాయాన్ని, కుటుంబసభ్యుల రోదన చూసి అంతా కన్నీరుమున్నీరయ్యారు.

కార్టూ'నిజం'



ప్రమాదకరంగా భూహక్కు చట్టం

- సివిల్ సమస్యలు జిల్లా స్థాయిలో రెవెన్యూ ట్రిబ్యునల్‌లోనే అప్పీల్
- 27/2023చట్టతో రైతులకు తప్పని ఆర్థిక భారం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం ఆదేశానుసారం రాష్ట్ర ప్రభుత్వం హడావుడిగా తీసుకొచ్చిన ఆంధ్రప్రదేశ్ భూహక్కుల చట్టం 27/2023పై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ఏడాది జనవరిలో అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టి గత నెల నుంచి ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చింది జిల్లా స్థాయిలో సివిల్ సమస్యపై ఇకపై రెవెన్యూ ట్రిబ్యునల్‌ను మాత్రమే కక్షిదారులు ఆశ్రయించాల్సి ఉంటుంది. రెండేళ్లలోపు హైకోర్టుకు అప్పీలు చేసుకోవాలని చట్టం చెబుతోంది. ఈ చట్టం అమలుతో సన్న చిన్నకారు రైతులకు ఆర్థిక భారంతో పాటు ఆస్తులు అన్యాక్రాంతం అయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. వైసిపి అధికారంలోకొచ్చిన అనంతరం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ సర్వేలో అనేక అవకతవకలు ఇప్పటికే వెలుగులోకి వచ్చాయి. దశాబ్ధాల కాలంగా సాగు చేసుకుంటున్న తమ భూముల రికార్డులకు భిన్నంగా కొలతను ఆన్‌లైన్ చేశారని గగ్గోలు పెడుతున్నారు.

గతంలో అడంగల్ (గొలుసు కట్టు) ద్వారా సర్వే చేపట్టేవారు. అనంతరం కొలతలను ప్రస్తావిస్త హద్దుల ప్రకారం



దస్తావేజులు తయారు చేయించేవారు. ఈ దస్తావేజుల ఆధారంగానే ఇప్పటికీ ఆస్తి హక్కు రుజువు చేయబడుతోంది. ఎవరైనా అన్యాక్రాంతం చేసినా జిల్లా కోర్టుల్లో బాధితులు అప్పీలు చేసుకుని సరైన ధ్రువీకరణ పత్రాలను దాఖలు పర్చటం ద్వారా న్యాయం పొందుతున్నారు. కోర్టులో న్యాయం లభించడం ఆలస్యమైనప్పటికీ తీర్పు అనంతరం ఊరట కలుగుతోంది.

ప్రభుత్వం తాజా నిర్ణయం ప్రజలను మరింత ఇబ్బందులకు గురి చేసేలా ఉంది. సివిల్ సమస్యలు సృష్టించిన వారికే నిర్ధారించే బాధ్యతలు అప్పజెప్పటం విమర్శలకు దారి తీస్తోంది. తాజా నిర్ణయంతో బాధితులు స్థిరాస్తి హక్కుల కోసం రెవెన్యూ ట్రిబ్యునల్‌లో అప్పీల్‌కు వెళ్లాల్సి ఉంటుంది. రెండు సంవత్సరాల్లోపు ఈ వివాదాలపై బాధితులు అభ్యంతరాలు తెలిపాలి. హైకోర్టులో అప్పీలు చేసుకోవాల్సి ఉంటుంది. గడిచిన 20 ఏళ్లుగా భూముల ధరలు గణనీయంగా పెరిగాయి. ఈ నేపథ్యంలో గ్రామాల్లో రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా బలం ఉన్న వారు తమ హద్దులు దాటి చిన్న, సన్నకారు రైతుల భూములను అన్యాక్రాంతం చేయటం పరిపాటిగా మారింది. మరి కొందరు మరో అడుగు ముందుకు వేసి నకిలీ దస్తావేజులు సృష్టించి సన్న చిన్నకారు రైతుల భూములను ఆక్రమించుకున్న దాఖలాలు కోకొల్లలు. ఇటువంటి సందర్భంలో బాధితులు జిల్లా స్థాయిలో సివిల్ కోర్టులను ఆశ్రయించి న్యాయవాది ద్వారా ని న్యాయం పొందుతున్నారు. తాజా నిర్ణయంతో ఇకపై రెవెన్యూ ట్రిబ్యునల్‌లో పరిశీలించిన అనంతరం వాదోపవాదనలు

3లో..

యువగళం ముగింపు సభ విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి రామచంద్రపురం

యువ గళం ముగింపు సభను విజయవంతం చేయాలని టిడిపి ఇంఛార్జి రెడ్డి సుబ్రహ్మణ్యం పిలుపు నిచ్చారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 20న జరిగే యువగళం ముగింపు సభకు నియోజకవర్గం నుంచి ఎక్కువ మంది హాజర వ్వాలన్నారు. జాతీయ పార్టీ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర ముగుస్తున్న సందర్భంగా విజయ నగరం జిల్లా భోగాపురం మండలం పోలపల్లిలో ఈ నెల 20న బహిరంగ సభ జరగనుం దన్నారు. సభకు టిడిపి శ్రేణులు తరలి వెళ్లి విజయవ ంతం చేయాలన్నారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారంటీ రిజిస్ట్రేషన్లు ఈ నెల 30వ తేదీలోపు పూర్తి చేయాలన్నారు. సమావేశంలో నియోజ కవర్గ టిడిపి పరిశీలకులు కాకినాడ రామారావు, పార్టీ మం డల, పట్టణ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్ ఇన్ ఛార్జ్ లు, టిడిపి గ్రామఅధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోడరన్‌లో స్కాలర్‌షిప్ టెస్ట్‌కు 1269 మంది హాజరు

ప్రజాశక్తి-రామచంద్రపురం

పట్టణంలోని మోడరన్ కళాశాల్లో ఆదివారం నిర్వహించిన స్కాలర్‌షిప్ టెస్ట్‌కు 1269 మంది విద్యార్థులు హాజరయ్యారు. టెన్త్ చదువుతున్న విద్యార్థులకు మోడరన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోఆదివారం నిర్వహించిన స్కాలర్‌షిప్ టెస్ట్‌కి విశేష స్పందన లభించిందని మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ జివి.రావు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వివిధ స్కూళ్ళకు సంబంధించిన 1269 విద్యార్థులు మోడరన్ స్టార్ స్కాలర్‌షిప్ టెస్ట్‌లో పాల్గొన్నారని అన్నారు. ప్రతి ఏటా దీనిని నిర్వహిస్తున్నామని వివరించారు. జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ సిహెచ్.రాజేష్ మాట్లాడుతూ ఫలితాలు త్వరలో ప్రకటించి విజేతలకు ప్రముఖుల చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేస్తామన్నారు. స్కాలర్షిప్ టెస్ట్ సజావుగా నిర్వహించిన సిబ్బందిని రావు అభినందించారు.

నేడు యథావిధిగా స్పందన

ప్రజాశక్తి-అమలాపురం

స్థానిక కలెక్టరేట్ లో ఈ నెల 18న సోమవారం ఉదయం 10 గంటల నుంచి జిల్లా స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన జగనన్నకు చెబుదాం కార్యక్రమం యథావిధిగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ సమస్యలను జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చి పరిష్కార మార్గాలు కోరాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పామర్రులో శ్మశానం అభివృద్ధి పనులు

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలం పామర్రు గ్రామంలో రూ.25 లక్షలు ఎంపీ నిధులతో శ్మశాన వాటిక అభివృద్ధి పనులకు వైసిపి నాయకులు పిల్లి సూర్య ప్రకాష్ ఆదివారం భూమి పూజ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎంపి పిల్లి సుభాష్ చంద్రబోస్ శ్మశాన అభివృద్ధికి నిధులు మంజూరు చేశారన్నారు. ఎంతోకాలంగా పామర్రు గ్రామంలో శ్మశానం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. అభివద్ధి పనుల్లో భాగంగా ఇక్కడ షెడ్డు నిర్మాణం పూర్తి చేస్తారని అన్నారు. కార్యక్రమంలో కుందూరు సర్పంచ్ పంపన సత్యానందం, శెట్టిబలిజ సంఘం మండల అధ్యక్షులు శ్యాంప్రసాద్, ఆముజూరు వైసిపి నాయకులు నానావరపు శ్రీనివాస్ పామర్రు గ్రామస్తులు పాల్గొన్నారు.

రైల్వే బోర్డు కన్సల్టేటివ్ కమిటీ సభ్యునిగా రాంబాబు

ప్రజాశక్తి-రామచంద్రపురం

వెలంపాలెం గ్రామానికి చెందిన పెయ్యాల రాంబాబుకు రైల్వే బోర్డు కన్సల్టేటివ్ సభ్యునిగా నియమిస్తూ దక్షిణమధ్య రైల్వే అసిస్టెంట్ కమిషనర్ సంజయ్ మనోజ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులు అందుకున్న పెయ్యిల రాంబాబు మాట్లాడుతూ నన్ను గుర్తించి నామేనెట్ చేసి నా నియమానికి సహకరించిన రైల్వే కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవి, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయాజివేమా, జిల్లా అధ్యక్షులు యళ్ల దొరబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

అంగన్‌వాడీలకు లబ్ధిదారుల సంఘీభావం



మండపేటలో సమ్మెలో పాల్గొన్న అంగన్‌వాడీలు, లబ్ధిదారులు

ప్రజాశక్తి-యంత్రాంగం

అంగన్వాడీలు డిమాండ్ల సాధనకు కోసం చేస్తున్న అంగన్‌వాడీల సమ్మె ఆదివారం ఆరోరోజుకు చేరింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీలకు వచ్చే లబ్ధిదారులు సమ్మెకు సంఘీభావం తెలిపారు. ప్రజాసంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు వారి సమ్మెకు మద్దతు తెలిపాయజేశారు.

మండపేట తమ డిమాండ్ల సాధనే లక్ష్యంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా అంగన్‌వాడీ కార్యకర్తలు చేపట్టిన సమ్మె ఆదివారానికి ఆరో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పెరిగిన నిత్యవసరాల ధరలు తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీస వేతనం, పిఎఫ్, రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని, పనిభారం తగ్గించాలని, ఆయాలకు ప్రమోషన్ వయస్సు 50 సంవత్సరాలకు పెంచాలని తదితర అంశాలపై ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలలో భాగంగా తెలంగాణ కంటే ఎక్కువ వేతనం ఇస్తానన్న సిఎం జగన్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. ఈ సమ్మెకు అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే లబ్ధిదారులు తదితరులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండపేట ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.బేబీ, ఆదిలక్ష్మి, సిహెచ్.రాణి, మంగాదేవి, జానకి, అనంత, దేవకి, దుర్గా, వజ్రం, కుమారి, నాగలక్ష్మి, కమల, సత్యవేణి, పద్మ, నూకరత్నం తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరం అంగన్ వాడీలు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నిరసన దీక్షలు 6వ రోజైన ఆదివారం పిల్లల తల్లులు దీక్షలో పాల్గొని మద్దతు తెలిపారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద దీక్షల్లో పిల్లల తల్లులు పాల్గొని అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం చేయాలంటూ నినాదాలు చేశారు. అనంతరం పోలీస్‌స్టేషన్ సెంటర్ వరకు అంగన్‌వాడీలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి, కబడ్డీ ఆడి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షులు దుర్గా మహేశ్వరి కార్యదర్శి జయలక్ష్మి, ప్రాజెక్ట్ కమిటీ సభ్యులు తలుపులమ్మ, సుభాషిణి, శ్రీదేవి, సుబ్బలక్ష్మి, విజయ, అనంత లక్ష్మీ, రమాదేవి, అరుణ పలువురు అంగన్ వాడీ కార్యకర్తలు మరియు సహాయకులు పాల్గొన్నారు. అంగన్‌వాడీల సమ్మెకు బిఎస్‌పి నాయకులు మద్దతు తెలిపారు.

రామచంద్రపురం అంగన్‌వాడీల సమ్మెకు ప్రీస్కూల్ పిల్లలతో సహా వారి తల్లిదండ్రులు పాల్గొని సంఘీభావం తెలిపారు .సిఐటియు జిల్లా కార్యదర్శి నూకల బలరామ్, అంగనవాడి జిల్లా కార్యదర్శి ఎం .దుర్గ, వి. వీరలక్ష్మి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదురుగా అంగన్‌వాడీల సమ్మె కొనసాగింది. రామచంద్రపురం, కె.గంగవరంమండలాల అంగన్‌వాడీలు, లబ్దిదారులు, ఫ్రీ స్కూల్ పిల్లలులి పెద్ద సమ్మె శిబిరానికి వచ్చి మద్దతు తెలిపారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు డాక్టర్ స్టాలిన్ పాల్గొని ప్రసంగించారు. సమ్మెలో అంగనవాడి జిల్లా సభ్యులు వాసంశెట్టి సూర్యకుమారి, మండల అధ్యక్షులు కె.విజయలక్ష్మి, జి.శ్రీదేవి, సెక్టార్ లీడర్స్ జహీరా, కె.దుర్గ, జి.వెంకటరత్నం. గోంతి దేవి, వీర వేణి, సత్యవతి, అంగన్‌వాడీ వర్కర్స్ పాల్గొన్నారు.

మామిడికుదురు అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని చేస్సున్న సమ్మె ఆదివారం 6వ రోజుకు చేరుకుంది. అంగన్ వాడీ పిల్లలతో వారి తల్లితండ్రులు ఆదివారం సమ్మె మద్దత్తు తెలిపారు.

అమలాపురం అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మెను ఆదివారం 6వరోజు కొనసాగింది. ఈ సందర్భంగా అమలాపురం సిడిపిఒ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సమ్మె శిబిరంలో టిడిఎస్‌సి నాయకులు రేవు తిరుపతిరావు పాల్గొని అంగన్‌వాడీలకు తమ సంఘీభావం తెలిపారు. తమ న్యాయమైన కోరికలు సాధనలో భాగంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని ఆయన అన్నారు. సమ్మెలో పి. అమూల్య, విజయ, రత్నకుమారి, మణిమాల, దైవకప, బేబీ గంగ రత్నం, ఐసిడిఎస్ ప్రాజెక్టుకు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

ఐ.పోలవరం నాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న ఐ.పోలవరం, ముమ్మిడివరం, కాట్రేనికోన మండలాల్లో ఉన్న 504మంది అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు నిరవధిక సమ్మె చేస్తున్నారు. దీంతో ఆయా మండలాలు పరిధిలో ఉన్న 250అంగన్ వాడీ కేంద్రాలు ఇప్పటికే మూతపడ్డాయి.



ముమ్మిడివరంలో అంగన్ వాడీలకు మద్దతుగా పిల్లల తల్లులు నిరసన ర్యాలీ



రామచంద్రపురంలో ఆరో రోజు సమ్మెలో పాల్గొన్న అంగన్‌వాడీ చిన్నారుల తల్లిదండ్రులు



అమలాపురంలో సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయం



సమాన పనికి సమాన వేతనం ప్రకారం రూ.25వేలు ఇవ్వాలని సుప్రీం చెబుతున్నా, ప్రభుత్వం స్పదించకపోవడం అన్యాయం. పైగా వేతనాలు పెంచమని అడిగితే బెదిరింపులకు దిగడం శోచనీయం.

-ఎం.జయలక్ష్మి, అంగన్‌వాడీ వర్కర్ల,హెల్పర్ల ప్రాజెక్ట్ కార్యదర్శి, ముమ్మిడివరం నియోజకవరం

సమ్మె ఆగదు.. పోరాటం ఆగదు..



సర్కారు ఎన్ని కుట్రలు చేసినా బెదిరింపులకు పాల్పడినా మేం సమ్మె ఆపేది లేదు. పోరాటం నిలిపేదిలేదు.మరింత ఉదతంగా సమ్మెను కొనసాగిస్తాం. అంగన్‌వాడల హక్కులను సాధించుకుని తీరుతాం.

-కె.నాగ లక్ష్మి, సిఐటియు మండల సెక్రటరీ, ఐ.పోలవరం

అంగన్‌వాడీ వర్కర్‌గా 24 ఏళులగా పని చేస్తున్నా



అంగన్ వాడీ వర్కర్ గా 24ఏళ్లగా పని చేస్తున్నా. ఎన్నో పోరాటాలు ఫలితంగా నేడు రూ.11,500కు చేరింది. నిత్యావసరాల ధరలు చూస్తే వచ్చే జీతం ఏ మూలకు సరిపోవటం లేదు.

-ఎ వెంకట రత్నం, అంగన్‌వాడీ వర్కర్ , ఐ.పోలవరం

వైకుంఠ ఏకాదశికి ప్రత్యేక ఏర్పాట్లు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఈనెల 23వ తేదీ శనివారం యాత్రికులు స్వామివారిని ఉత్తర ద్వార దర్శించుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయ ఇఒ సత్యనారాయణ రాజు ఆదివారం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తర ద్వార దర్శనం తెల్లవారు జామున 4 గంటల నుంచి యాత్రికులకు దర్శనాలు కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ క్షేత్రానికి గల విశిష్టత, రద్దీని దృష్టిలో ఉంచుకుని రూ.50 ప్రత్యేక దర్శనాన్ని పూర్తిగా రద్దుచేశామన్నారు. సాధారణ భక్తులకు దర్శనాలకే అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ఉచిత దర్శనంగా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

దశలవారీగా గ్రామంలో రోడ్ల నిర్మాణం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

భీమనపల్లి పంచాయతీ పరిధిలో రోడ్ల నిర్మాణానికి ఆదివారం సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్ శంకుస్థాపనలు చేశారు. గడప గడపకూ మన ప్రభుత్వం నిధులతో రూ.7.70లక్షలతో భీమనపల్లి, సూదాపాలెం గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి సర్పంచ్ రాజ్ కుమార్ శంకుస్థాపన చేశారు. దశలవారీగా గ్రామంలో అవసరం ఉన్న చోట సిసి రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు సర్పంచ్ రాజ్ కుమార్ తెలిపారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు సత్య కృష్ణ,రమేష్,గ్రామస్తులు పాల్గొన్నారు.



డ్రైన్ నిర్మాణానికీ భూమిపూజ చేస్తున్న ఎంఎల్ఎ చిట్టిబాబు

గ్రామాల అభివృద్ధికి సిఎం జగన్ కృషి

ప్రజాశక్తి-అయినవిల్లి

గ్రామాల అభివృద్ధికి సిఎం జగన్ విశేష కృషి చేస్తున్నారని ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. పోతుకుర్రు గ్రామం రామాలయం వీధిలో రూ.6 లక్షలతో డ్రైన్ నిర్మాణ పనులకు ఆయన ఆదివారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సయ్యపురాజు సుబ్బలక్ష్మి, వైసిపి గ్రామ శాఖ అధ్యక్షుడు కమిడి వెంకటేశ్వరరావు, సచివాలయ కన్వీనర్, వాసంశెట్టి పుల్లం శెట్టి, మార్కెట్ కమిటి ఛైర్మన్ వేటుకూరు వెంకటరాజు, సొసైటీ ఛైర్మన్ చీలువురి నరసింహరాజు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి భవాని తదితరులు

అథ్లెటిక్స్ పోటీల ప్రారంభం

ప్రజాశక్తి-రామచంద్రపురం

పట్టణంలోని ఎస్‌కెపిజిఎన్ క్రీడాప్రాంగణంలో నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు ఆదివారం ప్రారంభమయ్యాయి. చీఫ్ కోచ్ ప్రసాద్ రెడ్డి సెక్రటరీ రవితేజ, ఆర్గనైజింగ్ సెక్రటరీ సురేశ్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ పోటీలు ప్రారంభించారు. 200 మంది క్రీడాకారులు పాల్గొనగా 13 మంది ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు.ముఖ్య అతిథులుగా డాక్టర్ స్టాలిన్, గన్నమనేని చక్రవర్తి, ఛైర్మెన్ గాదంశెట్టి శ్రీదేవి, ఎంపిపి మండల అంబటి భవాని తదితరులు పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తుల నిర్బంధం

ప్రజాశక్తి-మామిడికుదురు

పెదపట్నంలంకలో ఆదివారం అపరిచిత వ్యక్తులను జనసేన శ్రేణులు నిర్బంధించారు. ఓటర్ల జాబితాలతో వివరాలు సేకరిస్తుండటంతో ఎంపిటిసి సభ్యుడు కొమ్ముల జంగమయ్య, జనసైనికులు వారిని అడ్డుకున్నారు. అపరిచితులు హైదరాబాద్, ఖమ్మం, రాయలసీమ వాసులుని జనసేన శ్రేణులు పేర్కొన్నారు. వారిని పోలీసులకు అప్పగిస్తా మన్నారు.

సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

మంత్రి పినిపే విశ్వరూప్

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

సంక్షేమం, అభివృద్ధే వైసిపి ప్రభుత్వ ధ్యేయమనిరాష్ట్ర రవాణా శాఖా మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. అమలాపురం మండలం పేరూరు గ్రామంలో పలు అభివద్ధి పనులకు మంత్రి పినిపే విశ్వరూప్ గ్రామ సర్పంచ్ దాసరి అరుణ అధ్యక్షతన ఆదివారం శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా బిసి కల్యాణ మండపం పై అంతస్తు పనులకు మంత్రి చే కొబ్బరికాయ కొట్టించి పనులు ప్రారంభించారు. దూడల వారి వీధిలో జిజిఎంపి, సచివాలయం నిధులతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. అలాగే రజకపేటలో రజక కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ దంగేటి డోలామణిరుద్ర, ఎంపిపి కూడుపూడి భాగ్యలక్ష్మిబాబు, ఉప సర్పంచ్ కూడుపూడి సత్యనారాయణ, ఎంపిటిసి సభ్యులు, వార్డు సభ్యులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దూనబోయిన శ్రీరంగ, పంచాయతీ రాజ్ ఎఇ రాధాకష్ణ, సచివాలయ సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు, గహసారథులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



పేరూరులో పలు అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి పినిపే విశ్వరూప్

మృతుని కుటుంబానికి పరామర్శ

ఉప్పలగుప్తం ఉప్పలగుప్తం పంచాయతీ చెరువులో ఇటీవల పెయ్యల భైరవస్వామి మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని ఆదివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పరామర్శించారు. భైరవస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని భార్య వెంకాయమ్మ, కుమారుడు స్వామినాయుడు కుటుంబ సభ్యులను మంత్రి విశ్వరూప్ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పరామర్శించిన వారిలో వైసిపి సేవాదళ్ జిల్లా వైస్ ఛైర్మన్ పెయ్యల రమణ, నాయకులు ఉండ్రు వెంకటేశ్వరరావు,పెయ్యల దుర్గారావు,చిట్టిబాబు తదితరులు ఉన్నారు.

గాబ్రియల్ మృతికి..

అమలాపురంరూరల్ అమలాపురం మండల కోఆప్షన్ సభ్యులు మొసలి సర్జన్‌రాజు తండ్రి పాస్టర్ గాబ్రియల్ మృతికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి విశ్వరూప్ సంతాపం తెలిపారు. ఆదివారం రంగాపురం ఆయన స్వగృహంలో కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించి సంతాపం తెలిపారు. మంత్రి వెంట రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ కరెళ్ళ రమేష్ బాబు, ఎంపిటిసి సభ్యుడు ఉడుము రామకృష్ణ, వైసిపి నాయకులు మామిళ్ళపల్లి ఫణి కుమార్ తదితరులు ఉన్నారు.

పేకాడుతున్న 8 మంది అరెస్ట్

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

స్థానిక లారీ యూనియన్ ఆఫీస్ వద్ద 8 మంది పేకా డుతున్న వారిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సంఘటన సామర్లకోట పట్టణ పరిధిలో ఆదివారం జరిగింది. సామర్లకోట సిఐ సురేష్ తెలిపిన వివరాలు ఇవి.. సామర్లకోట లారీ యూనియన్ ఆఫీస్‌లో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించారు. పేకాడు ఆడుతున్న 8 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని రూ.6390 నగదును సీజ్ చేసినట్లు సిఐ తెలిపారు.

మృతదేహంతో వెళ్తున్న వాహనం బోల్తా

ప్రజాశక్తి-నల్లజర్ల

నల్లజర్ల మండలం అచ్చన్న పాలెం ఎస్‌సి కాలనీ వద్ద 16వ నెంబరు జాతీయ రహదారిపై మృతదేహాన్ని తీసుకెళ్తున్న మహాప్రస్థానం వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఆ సమయంలో వాహనంలో వద్ధుని మతదేహంతో పాటు బంధువులు ముగ్గురు, డ్రైవరు ఉన్నారు ఈ ప్రమాదంలో బంధువుల్లో ఇద్దరికి గాయాలయ్యాయి. వారిని నల్లజర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం ఏలూరు జిల్లా ధర్మాజీ గూడెం నుంచి కొవ్వూరులో అంత్యక్రియలు నిర్వహించేందుకు లింగపాలెం మండలంకు చెందిన మహాప్రస్థానం వాహనం వృద్ధుని మృతదేహంతో వెళ్తోంది. వాహనం అచ్చన్న పాలెం వద్ద ముందుగా వెళుతున్న లారీని తప్పించే క్రమంలో మహాప్రస్థానం వాహనం డివైడర్‌ను ఢీకొని బోల్తాపడింది. ఈ క్రమంలో ఫ్రీజర్ బాక్స్‌తో మతదేహం రోడ్డుపై పడిపోయింది. వాహనంలోని బంధువులు ఇద్దరుకి తీవ్ర గాయాలయ్యాయి వారిని హైవే అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు.

వైసిపి పాలన అవినీతిమయం: రుద్రరాజు

ప్రజాశక్తి-అమలాపురం



మాట్లాడుతున్న పిసిసి అధ్యక్షుడు రుద్రరాజు

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ పాలన అవినీతిమయంగా ఉందని పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు విమర్శించారు. ఆదివారం జిల్లా అమలాపురం కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో సిఎం జగన్ కొత్తగా ఎంఎల్‌ఎల బదిలీ కార్యక్రమం చేపట్టారని అన్నారు. ఒక నియోజక వర్గంలో చెల్లని రూపాయి వేరే నియోజక వర్గంలో ఎలా చెల్లుబాటు అవుతుందో సిఎం జగన్ చెప్పాలన్నారు. రాష్ట్రం వైసిపి పాలన అంతా మాఫియాలతో స్కాంలతో నిండి పోయిందని విమర్శించారు. నిత్యం రూ.కోట్లు నగదు మద్యం షాపుల నుంచి ఎవరెవరికి వెళుతుందో గుర్తిం చాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అన్నారు. సమావేశంలో పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, జిల్లా అధ్యక్షుడు కామన ప్రభాకరరావు, ఎసిసి మెంబర్ చీకట్ల అబ్బాయి, యార్లగడ్డ రవీంద్ర, పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబీ, అయితాబత్తుల సుభాషిని, కుడుపూడి శ్రీను, మాచవరం శివన్నా రాయణ, తదితరులు పాల్గొన్నారు.

24న గ్రూప్1,2 పరీక్షలపై అవగాహన

ప్రజాశక్తి -అంబాజీపేట

అంబాజీపేట హైస్కూల్ నందు ఈ నెల 24 ఆదివారం నిర్వహించే గ్రూప్ 1;2 పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహించ నున్నా రు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మండల షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘము అధ్యక్షులు నందిక వెంకటేశ్వరరావు ఆదివారం ఆవిష్కరిం చారు. ఈ పరీక్ష లకు హాజరైన వారికి శ్రీ చార్టిబుల్ ట్రస్ట్ అవగాహన సదస్సు నిర్వహి స్తుందని, ముఖ్య అతిథులుగా విజయవాడ డిసిపి మోకా సత్తిబాబు, ట్రస్ట్ ఛైర్మన్ మోకా రమాదేవి పాల్గొని 100 మందికి ఉచిత స్టడీ మెటీరియల్, మరో 100 మందికి ప్రిలిమనరీ శిక్షణ ఇస్తారన్నారు. పాల్గొనే వారు ఆన్‌లైన్ లో పేరు నమోదు చేసుకోవాలన్నారు.



అవగాహన కార్యక్రమంపై పోస్టర్ ఆవిష్కరణ

విఘ్నేశ్వరస్వామిని దర్శించుకున్న ఎంఎల్‌ఎ జగ్గిరెడ్డి

ప్రజాశక్తి-అయినవిల్లి

కొత్తపేట ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో వైసిపి సోషల్ మీడియా సభ్యులు 200 మంది పాదయాత్ర గా విచ్చేసి అయిన విల్లి విఘ్నేశ్వర స్వామిని ఆదివానం దర్శిం చుకున్నారు. వీరికి ఆలయ ఛైర్మన్ గుత్తుల నాగబాబు స్వాగతం పలకగా, ప్రధాన అర్చ కులు ఆధ్వర్యంలో వేద ఆశీర్వ చనం అందజేసి శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం సభ్యుల తో కలిసి అన్న ప్రసాదం స్వీకరించి అన్నప్రసాద ట్రస్ట్‌కు రూ.25వేలు విరాళంగా ఇచ్చినట్లు అలయ ఇఒ సత్యనారాయణ రాజు తెలిపారు.



స్వామి వారిని దర్శించుకుంటున్న ఎంఎల్‌ఎ

ఎదురెదురుగా ఢీకొన్న రెండు లారీలు

ప్రజాశక్తి-గోపాలపురం

గోపాలపురం శివారులో రెండు లారీలు ఎదురుగా ఢీ కొట్టుకున్న సంఘటన ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. వివరాలు ఇవి.. ఐరన్ షీట్‌తో హైదరాబాద్ వైపు వెళుతున్న కంటైనర్ లారీ, రాజమహేంద్రవరం వైపు వస్తున్న మరో లారీ గోపాలపురం శివారు అమరావతి వే బ్రిడ్జ్ వద్దకు వచ్చేసరికి ఎదురెదురుగా ఢీ కొట్టుకున్నాయి. ఈ ఘటనలో ప్రాణాపాయం లేనట్లు స్థానికులు తెలిపారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించి, లారీలను తరలించారు.

ప్రమాదకరంగా భూహక్కు చట్టం

(మొదటి పేజీ తరువాయి)

వినే అవకాశం లేకుండా అక్కడే నిర్ధారించే అకాశం ఉంటుంది. 'నో వన్ కాన్ జడ్జ్ హిస్ ఓన్ కేస్' అనే చందంగా రెవెన్యూ అధికారి పాదర్శకతపై ఆధార పడాల్సి ఉంటుంది. అప్పటికీ న్యాయం జరగలేదు అనుకుంటే హైకోర్టులో అప్పీలు చేసుకోవాల్సి ఉంటుంది. జిల్లాలోని బాధితులు న్యాయవాదులను నియమించుకుని తన వాదనలు హైకోర్టులో వినిపించే ఆర్థిక శక్తి ఉన్నవారు చాలా అరుదుగా ఉంటారు. ఫలితంగా ఆస్తులు అన్యాక్రాంతం అయ్యే పరిస్థితులు కన్పిస్తున్నాయనే ఆందోళన అటు రైతులలోనూ, న్యాయవాదులలోనూ వ్యక్తమవుతోంది.

సుప్రీం కోర్టు ఆదేశాలు బేఖాతరు

భూ హక్కు చట్టం 27/2023తో ప్రమాదం పొంచి ఉంది. సన్న, చిన్న కారు రైతులు ఆర్థికంగా ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. దేశంలో ఎక్కడా ఇటువంటి చట్టంలేదు. ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలు, హద్దుల మధ్య ఉన్న భూమి ఆధారంగానే ఆస్తి హక్కు ధ్రువీకరిస్తారని సుప్రీం కోర్టు స్పష్టమైన ఆదేశాలిచ్చింది. దీనికి భిన్నంగా ప్రభుత్వం వహరించడం సరైందికాదు. తక్షణమే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. దీని కోసం ఆందోళనలు చేపడుతున్నాము. దీనిలో భాగంగా బాయ్‌కాట్ చేశాము. రాబోయ ప్రమాదాన్ని గ్రహించి ప్రజలు ఈ ఆందోళనలో భాగస్వామలు కావాలి.

- తోట వెంకటేశ్వరరావు న్యాయవాది, కొవ్వూరు

ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం

ప్రజాశక్తి-రామచంద్రపురం

మండలంలోని శివల గ్రామంలో గల బాలా త్రిపుర సుందరి సమేత నీలకంఠ త్రిపురాంతక స్వామి వారి దేవాలయంలో షష్ఠి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దివ్య కళ్యాణం ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. ఏర్పాట్లను ఆలయ ఇఒ ఎంవి.సత్యనారాయణ పర్యవేక్షించారు. ఆలయ అర్చకులు కాళ్ళకూరి చంద్రమౌళీశ్వర శర్మ, శివరామకృష్ణ ప్రసాద్‌లు కళ్యాణో త్సవాలను నిర్వహించారు. **కపిలేశ్వరపురం** అంగర, కపిలేశ్వరపురం గ్రామాల్లో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాలు ఆదివారం నుంచి ఘనంగా నిర్వహిస్తునట్లు ఆలయ ఇఒ ఎఎస్ బిజి.రామలింగం తెలిపారు. ఆయన మాట్లా డుతూ 17న ఆదివారం. స్వామి వారి దివ్య కల్యాణం, గ్రామోత్సవం నిర్వహించామన్నారు.



స్వామివారి కళ్యాణం జరిపిస్తున్న అర్చకులు

'కవితాగానం'తో రికార్డు నెలకొల్పిన దుర్గారావు

ప్రజాశక్తి-అయినవిల్లి

మాగం గ్రామానికి చెందిన వీధి దుర్గారావు 30గంటల 30 నిమిషాల 30 సెకన్లపాటు కవితాగానం చేసి ప్రపంచ రికార్డుల్లో నమోద య్యారు. డిసెంబర్ 16,17 తేదీల్లో తాడేపల్లిగూడెంలో శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ ఛైర్మన్ కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలో జరిగిన కళా ఉత్సవాల్లో తప్పిపోతున్న యువత మీద కవితాగానం చేసి తనపేరును అమేజింగ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, భారత్ టాలెంట్స్, తెలుగు నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ మార్వెల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అను ప్రపంచ రికార్డులలో నమోదు చేయించుకున్నారు. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల చింతనలంకలో హిందీ ఉపాధ్యాయుడిగా దుర్గారావు పనిచేస్తున్నారు.



ప్రశంసాపత్రం అందుకుంటున్న దుర్గారావు

తాతపూడి పంపింగ్ స్కీమ్‌కు రక్షణ గోడ నిర్మించాలి

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

మండలంలోని తాతపూడి సమీపంలో గోదావరి ఏటి గట్టు పై ఉన్న పంపింగ్ స్కీం భవనానికి రక్షణ గోడ నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. గతంలో ఈ గోడ తుపాను ఉధృతికి నేలమట్టం కావడంతో ఆ ప్రాంతంలో రక్షణ గోడ కరువైంది. నీటి ఎద్దడి సమయాల్లోనే ఈ పంపింగ్ స్కీం నుంచి గోదావరి నది నుంచి సాగునీరు కు వినియోగిస్తారు. అధికారులు మిగిలిన రోజుల్లో ఈ భవనాన్ని పట్టించుకోరు. రక్షణ గోడ లేని ప్రాంతంలో కర్రలతో ఏర్పాటు చేశారు. గతంలో ఈ పంపింగ్ స్కీంలో ఉన్న సామగ్రి చోరీ జరిగిన సంఘట నలు చోటుచేసుకున్నాయి. భవనంలో విలువైన మోటార్లు, సామగ్రి ఉన్న నేపథ్యంలో ఆ ప్రాంతంలో రక్షణ గోడ నిర్మించాలని ప్రజలు స్థానికులు, కోరుతున్నారు.



రక్షణ గోడ లేక ఏర్పాటుచేసిన కర్రలు

వాతావరణ మార్పులతో రైతుల్లో ఆందోళన

ప్రజాశక్తి -మామిడికుదురు

వాతావరణ మార్పులతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గత రెండు రోజుల నుంచి ఆకాశం మేఘావృతంగాఉండటంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. ఆలస్యం గా నాట్లు వేయడం తో కోతలు కూడా ఆలస్యమయ్యాయి.పలు గ్రామాలలో కోతలు కొనసాగుతున్నాయి. మిచౌంగ్ తుపాను కారణంగా విత్తనపంట కోల్పోవడం తో నారుమడుల వేయటానికి విత్తనాల కోసం ఎదురు చూసున్నారు.

కాంగ్రెస్ కార్యకర్తకు పరామర్శ

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

పితృ వియోగంతో బాధపడుతున్న భీమనపల్లి కి చెందిన కాంగ్రెస్ కార్యకర్త ఇళ్ల రాంబాబును ఆదివారం ఎపిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు పరామర్శించారు. రాంబాబు తండ్రి నాగేశ్వరరావు ఇటీవల మృతి చెందారు. నాగేశ్వరరావు చిత్రపటానికి రుద్రరాజు పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట ఎపిసిసి ఉపాధ్యక్షుడు కొత్తూరి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

సాబ్జీ ఆశయ సాధనకు కృషి చేద్దాం

మూగబోయిన ఉద్యమాల గొంతు..

పల్లవి : ఉపాధ్యాయ ఉద్యమాల గొంతు మూగబోయిందా
కాలం కసిగట్టి కారుచీకటిని నింపిందా
నమ్మలేకపోతున్నాం మా సాబ్జి లేరని
కంట నీరు జడి వానై కడలై పొంగింది

చరణం : ప్రతి అడుగు సాహసమే నీ జీవిత ప్రస్థానం
పట్టుదల పతాకమై సాగెను నీ పయనం
ఉపాధ్యాయ ఉద్యమాల ఊపిరి నీవై
చివరి వరకు నిలిచావు పోరాట చిరునామై

చరణం : కష్టజీవులందరికి పక్షపాతి నీవయ్యావు
కార్మిక కర్షక హక్కుల దిక్సూచిగ నిలిచావు
శాసనమండలిలో ప్రశ్నించే గొంతుకై
నిన్ను వరించిన పదవికి వన్నె తెచ్చినావు

చరణం : నిలువెత్తు ఆదర్శమే నీ రూపమైంది
మహోన్నతపు ఆశయమే నీ బాటగా సాగింది
మంచితనం మానవతకు మారుపేరుగా నిలిచి
చెరిగిపోని జ్ఞాపకమై మా మదిలో నిలిచావు

చరణం : ఉద్యమ వీరులకు ఉండబోదు మరణం
ఎగురుతున్న జెండాలో మీ రక్తమే అరుణం
బిగించిన ప్రతి పిడికిలి మీ స్ఫూర్తిని చాటుతుంది
మీ ఆశయ బాటలో కడవరకు పోరుతుంది

-పి.మంగరాజు
ప్రజానాట్యమండలి

ఉద్యమ సారథి లేకపోవడం తీరనిలోటు
యుటిఎఫ్, ప్రజాసంఘాల సంతాప సభలో వక్తలు

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

ప్రజల పక్షాన నిలిచే వ్యక్తి, అన్యాయంపై గొంతెత్తి పోరాడే వ్యక్తి మరణిస్తే.. అది సమాజానికి నష్టమని.. కార్మిక, కర్షక వర్గాలకు, ఉద్యమకారులకు తీరనిలోటని, ఎంఎల్‌సి సాబ్జి వంటి గొప్ప ఉద్యమకారుడిని కోల్పోవడం బాధాకరమని, ఆయన ఆశయసాధనకు కృషి చేయడమే నిజమైన నివాళి అని పలువురు వక్తలు అన్నారు. ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి షేక్ సాబ్జి సంతాప సభ యుటిఎఫ్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఏలూరు కెనాల్ రోడ్డులో ఉన్న యుటిఎఫ్ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం జరిగింది. యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎంవి.శ్యాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో పిడిఎఫ్ ఫ్లోర్‌లీడర్, కృష్ణా, గుంటూరు జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు, ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు బేబిరాణి, ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.సుందరయ్య పాల్గొని ప్రసంగించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అనేక ఉద్యమాల్లో పాల్గొన్న సాబ్జీ దేశంలో పిల్లలు చదువుకోవాలని, దేశ పరిరక్షణ, పీడిత, కార్మిక, కర్షక, ఉద్యోగులు క్షేమంగా ఉండాలని ఆకాంక్షించారన్నారు. ఆయన ఆశయ సాధనే లక్ష్యంగా ఎపి విద్యారంగంలో అభివృద్ధి సాధించేలా కృషి చేయాలన్నారు. సాబ్జీ అకాల మరణం రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉద్యమకారులను, ఉద్యోగులు, కార్మికులు, కర్షకులను తీవ్ర విషాదంలో నింపిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్నేళ్ల ఉద్యమాల ద్వారా ఒక ఉద్యమ కెరటాన్ని తయారు చేసుకోగలిగామని, ఇప్పుడు ఆయన లేని లోటు పూడ్చుకోలేనిదని అన్నారు. పిడిఎఫ్ తరపున ముగ్గురు ఎంఎల్‌సిలు ఉండేవారని, సాబ్జీ మరణంతో అది రెండుకు చేరిందన్నారు. పిడిఎఫ్ ఎంఎల్‌సిల సంఖ్య రోజురోజుకీ తగ్గడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఈ సమాజంలో ప్రశ్నించేవారు ఎక్కడున్నారని, ఒకవేళ ఎవరైనా ప్రశ్నించినా అది వారి అవసరాల కోసమేనని.. సమాజం కోసం ప్రశ్నించే సాబ్జీలాంటి వారు అరుదుగా ఉంటారన్నారు. సాబ్జీకి జరిగిన ప్రమాద దశ్యం..శత్రువుకి కూడా కంట తడిపెట్టించేలా ఉందన్నారు. ఉద్యమంలో సాబ్జీ ఒక సంచలనమని, ఆయన మరణం తీరని లోటని విషణ్ణవదనలతో తెలిపారు. యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ సాబ్జీ మరణం యావత్ ఉపాధ్యాయ వర్గాలకు దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. ఒక పోరాట యోధుడిని కోల్పోయామని, శాసనమండలిలో ప్రజా, ఉద్యోగ సమస్యలపై నిర్భయంగా, నిస్సంకోచంగా, నిక్కచ్చిగా మాట్లాడే మహనీయుడిని మళ్లీ చూడలేమన్నారు. సాబ్జీ ప్రజా పోరాటాల్లోనే తనువు చాలించారని, అంగన్వాడీ ఉద్యమాలకు మద్దతుగా నిలుస్తూ వస్తున్న క్రమంలోనే ఊపిరొదలడం ద్వారా తాను ప్రజా ఉద్యమ నేతనని మరోసారి నిరూపించారన్నారు. ఆయన భౌతికంగా దూరమైనా ఆయన ఆశయ సాధన కోసం మనమంతా పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. సాబ్జీ అమెరికా వెళ్లిన సందర్భాలు మినహా మిగిలిన సమయమంతా ఉద్యమాల్లోనే గడిపారన్నారు. పోరాడేవారికి ఎర్రజెండా తోడు.. ఉద్యమకారుడికి ఉద్యమమే అజెండా అని సాబ్జి చెప్పేవారన్నారు. ఉద్యమాలను ప్రభుత్వం అణగదొక్కుతున్న సమయంలో గొప్ప ఉద్యమ నేతను కోల్పోవడం దురదృష్టకరమన్నారు. యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేళ సాబ్జి వంటి గొప్ప నేతను కోల్పోవడం చాలా బాధాకరమన్నారు.


సంతాప సభలో మాట్లాడుతున్న పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐవి


అంతిమాయాత్రలో యుటిఎఫ్ కాకినాడ జిల్లా నాయకులు

గొప్ప ఉద్యమ నాయకుడిని కోల్పోయాం

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ఉపాధ్యాయ ఉద్యోగ సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన గొప్ప ఉద్యమ నాయకుడిని కోల్పోవడం బాధాకరమని యుటిఎఫ్ కాకినాడ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెవివి. నాగేశ్వరరావు, తోటకూర రవి చక్రవర్తి అన్నారు. ఆదివారం సాబ్జి అంత్యక్రియలు ఏలూరులో జరిగాయి. కాకినాడ జిల్లా నుంచి యుటిఎఫ్ నేతలకు ఈ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఉద్యమ నాయకునికి అంతిమ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేకేళ్లుగా ఉపాధ్యాయ ఉద్యమంలో పనిచేసిన సాబ్జి మృతి తీరని లోటు అన్నారు. సాబ్జీ నేతృత్వంలో జరిగిన అనేక పోరాటాలు ఫలితంగా కొన్ని సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. నిరంతరం పోరాటేలే ఊపిరిగా పనిచేస్తూ గడిపారని కొనియాడారు. అంగన్వాడి, ఆశ ఉద్యమాలకు సంఘీభావం తెలిపి వారి సమస్యలపై ప్రసంగించి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదం జరిగి మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. నివాళులర్పించిన వారిలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జయప్రకాష్, రాష్ట్ర కార్యదర్శి టి.అన్నారాము, సాయిరాం, జి.ప్రభాకరవర్మ, వివి.రమణ, జయప్రకాష్, తోట సీతారామయ్య, పివి.సత్యనారాయణ, నూకరాజు, అంగన్‌వాడీ రాష్ట్ర అధ్యక్షులు బేబిరాణి, ప్రజా సంఘాల నాయకులు ఉన్నారు.

తూర్పుగోదావరి జిల్లా నుంచి సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, ఐద్వా జిల్లా అధ్యక్షులు తులసి, సిఐటియు జిల్లా అధ్యక్షులు సుందరబాబు, సిపిఎం నగర కార్యదర్శి పవన్ తదితరులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.సాబ్జీ మృతికి నివాళులర్పించారు. ఆయన ఉద్యమ సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఆయన బాటలో నడవాలని పిలుపునిచ్చారు.

తరలొచ్చిన ఉపాధ్యాయ లోకం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి


సాబ్జీ చిత్రపటంతో కాకినాడ రూరల్ యుటిఎఫ్ నాయకులు,

యుటిఎఫ్ ముద్దుబిడ్డ, ఉపాధ్యాయ ఎంఎల్‌సి షేక్ సాబ్జి అంతిమయాత్రను యుటిఎఫ్ నాయకత్వం ముందుండి నడిపించింది. తొలుత యుటిఎఫ్ జిల్లా కార్యాలయం వద్ద యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్ సాబ్జీ భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం ప్రజల సందర్శనార్థం ఇండోర్ స్టేడియంకు తరలించారు అక్కడ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముస్తఫా ఆలీ, ఆర్.రవికుమార్ అన్ని కార్యక్రమాలు దగ్గరుండి పర్యవేక్షించారు. సాబ్జి అంతిమయాత్రలో పాల్గొనేందుకు రాష్ట్ర నాయకత్వంతో పాటు వివిధ జిల్లాల నుంచి, తెలంగాణ రాష్ట్రం నుంచి కూడా నాయకులు తరలొచ్చారు. అంతిమయాత్ర అనంతరం జరిగిన సంతాప సభలో వారంతా పాల్గొని సాబ్జితో గడిపిన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. సాబ్జీ అంతిమయాత్రలో యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి, నేతలు పివి. నర్సింహరావు, పి.కనకదుర్గ, సిహెచ్.శ్రీదేవి, కొమ్మోజు శ్రీనివాసరావు, కె.సురేష్‌కుమార్, బి.లక్ష్మీరాజా, ఎన్.అరుణకుమారి, ఎస్‌పి.మనోహర్‌కుమార్, వి.బాలసుబ్రహ్మణ్యం, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.విజయరామరాజు, ఎకెవి.రామభద్రం, నేతలు పి.క్రాంతి, తూర్పుగోదావరి జిల్లా నేత పి.జయకర్, పూర్వ యుటిఎఫ్ నేతలు, వివిధ జిల్లాలకు చెందిన నేతలు పాల్గొన్నారు.



సాబ్జీ ఆశయ సాధనే ఘననివాళి

ప్రజాశక్తి - వీరవాసరం

ఎంఎల్‌సి సాబ్జీ ఆశయ సాధనే మనం వారికిచ్చే ఘనమైన నివాళి అని రాష్ట్ర నాయకులు జివివి.రామానుజరావు అన్నారు. సాబ్జీ సంతాప సభ ఆదివారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో నిర్వహించారు. ఉపాధ్యాయులు, ప్రజా సంఘాల నేతలు తొలుత సాబ్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాబ్జీ ఉపాధ్యాయ రంగానికి చేసిన సేవలు, ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జుత్తిగ నరసింహమూర్తి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్.కుమార్‌బాబ్జీ, మండల ప్రధాన కార్యదర్శి ముద్రగళ శ్రీనివాస్, నేతలు డి.పుల్లారావు, ఎన్.ప్రసాదుబాబు, పి.సాయిబాబు, ఎ.గోవిందరాజులు, గుబ్బల శ్రీలక్ష్మీ, కె.రామకృష్ణ పాల్గొన్నారు.

కన్నీటి వీడ్కోలు

(మొదటి పేజీ తరువాయి)

సుభాని, కుమారుడు ఆజాద్, కుమార్తె ఆస్రిఫ్ విలపిస్తున్న తీరు అందరినీ కలిచివేసింది. సాబ్జీ భౌతికకాయాన్ని సందర్శించిన మహిళలు కన్నీరుమున్నీరుగా విలపించారు. 'మమ్మల్ని వదిలేసి వెళ్లిపోయావా' అంటూ వచ్చినవారంతా తీవ్ర వేదనకు లోనయ్యారు. ఎంఎల్‌సిలు కెఎస్.లక్ష్మణరావు, ఐ.వెంకటేశ్వరరావు ఉదయం నుంచి అంత్యక్రియలు పూర్తయ్యేవరకూ వెంటే ఉన్నారు.

ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

ఎంఎల్‌సి సాబ్జి అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో జరిగాయి. ఏలూరు ఆర్‌డిఒ ఖాజావలీ, తహశీల్దార్ బి.సోమశేఖర్, త్రీటౌన్ సిఐ వెంకటేశ్వరరావు దగ్గరుండి అన్ని ఏర్పాట్లనూ పర్యవేక్షించారు. సాబ్జీ ఇంటిదగ్గర భౌతికకాయానికి పోలీసులు గౌరవవందనం చేశారు. పడమర వీధిలోని ముస్లిం శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించగా పోలీసులు గాలిలోకి రెండు రౌండ్లు కాల్పులు జరిపి, గౌరవవందనం సమర్పించారు.

తరలొచ్చిన నేతలు


సాబ్జీ అంత్యక్రియలకు సిపిఎం, ప్రజాసంఘాల రాష్ట్ర నేతలు, జిల్లా నేతలు తరలొచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు సాబ్జి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాల్లో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక ఉద్యమాలకు సాబ్జీ మృతి తీరని లోటు అన్నారు. సాబ్జీ శాసనమండలిలో ప్రజా సమస్యలపై నిలదీసేవారని గుర్తు చేశారు. చిన్న వయస్సులో ఎంఎల్‌సిగా ఎన్నికయ్యారన్నారు. సాబ్జి కుటుంబానికి సానుభూతి తెలిపారు. సాబ్జికి నివాళులర్పించిన వారిలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం, వై.వెంకటేశ్వరరావు, వి.ఉమామహేశ్వరరావు, జిల్లా కార్యదర్శి ఎ.రవి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.కిషోర్, తెల్లం రామకృష్ణ, ఆర్.లింగరాజు, డిఎన్‌విడి.ప్రసాద్, ఎం.నాగమణి, జి.రాజు పాల్గొన్నారు. సాబ్జీ మృతి చెందిన రోజు నుంచి అంత్యక్రియలు పూర్తయ్యేవరకూ సిపిఎం పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి బి.బలరాం, ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి దగ్గరుండి కార్యక్రమాలను పర్యవేక్షించారు.

సిఐటియు నేతల నివాళులు

రోడ్డు ప్రమాదంలో మరణించిన ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి షేక్ సాబ్జీ భౌతికకాయానికి సిఐటియు రాష్ట్ర నాయకత్వం ఘన నివాళులు అర్పించింది. స్థానిక ఇండోర్ స్టేడియంలో ఆయన భౌతికకాయానికి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు, ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శులు కె.ఉమామహేశ్వరరావు, డిఎన్‌విడి.ప్రసాద్, ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బేబిరాణి, కార్యదర్శి కె.సుబ్బరావమ్మ, ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.పోశమ్మ, కార్యదర్శి కె.ధనలక్ష్మి, సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆర్.లింగరాజు, నేతలు బి.సోమయ్య, కె.విజయలక్ష్మి పూలమాలలు వేసి నివాళలర్పించారు. నేతలు మాట్లాడుతూ సాబ్జీ చివరిక్షణం వరకూ కార్మిక హక్కుల కోసం పోరాడారన్నారు. స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయం వద్ద సాబ్జీ భౌతికకాయంపై పూలుచల్లి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వి.సాయిబాబు, బి.జగన్నాథం, జె.గోపి తదితరులు పాల్గొన్నారు.

అశ్రునయనాలతో అంతిమ వీడ్కోలు

ముగిసిన ఎంఎల్‌సి సాబ్జీ అంత్యక్రియలు - ప్రముఖుల ఘన నివాళి - ప్రభుత్వలాంఛనాలతో నిర్వహణ





ఉద్యమ నాయకుడు, పిడిఎఫ్ ఎంఎల్‌సి షేక్ సాబ్జీకి అశ్రు నయనాలతో అంతివ వీడ్కోలు పలికారు. వివిధ జిల్లాలకు చెందిన వేలాదిగా కార్మికులు, కర్షకులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, ఆయన అభిమానులు అంతిమ యాత్రలకు తరలొచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుతో పాటూ పలువురు ప్రముఖులు, పిడిఎఫ్ ఎంఎల్‌సిలు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, ప్రజ, కార్మిక, ఉద్యోగ సంఘాల రాష్ట్ర నాయకులు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ప్రభుత్వ లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు ఆదివారం ముగిశాయి.


నివాళులర్పిస్తున్న సిఐటియు రాష్ట్ర నేత వి.ఉమామహేశ్వరరావు


నివాళులర్పిస్తున్న సిపిఎం కాకినాడ జిల్లా కన్వీనర్ రాజశేఖర్ తదితరులు


యుటిఎఫ్ రాష్ట్ర నేతలు ప్రసాద్, వెంకటేశ్వర్లు, బాబురెడ్డి


నివాళులర్పిస్తున్న ఎంఎల్‌సి కల్పలతారెడ్డి




సంతాపంగా గాల్లోకి కాల్పులు జరుపుతున్న పోలీసులు


ముస్లిముల నివాళి


సంతాపం తెలుపుతున్న ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్


కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న ఏలూరు ఎస్‌పి మేరీ ప్రశాంతి


జాయింట్ కలెక్టర్ లావణ్యవేణి నివాళి


నివాళులర్పిస్తున్న ఆశావర్కర్ల రాష్ట్ర నేతలు

నేడు స్పందన, డయల్ యువర్ కమిషనర్

ప్రజాశక్తి-కాకినాడ

ప్రభుత్వ ఆదేశాల మేరకు జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం 9:30 గంటల నుంచి 10:30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్.నాగ నరసింహారావు తెలిపారు. స్థానిక సమస్యలను కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయం ఫోన్ నెంబర్ 0884-2357800కు కాల్ చేసి సమస్యలు తెలియజేయవచ్చున్నారు. ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ చెప్పారు. 10:30 గంటల నుంచి స్పందన కార్యక్రమం యథావిధిగా కొనసాగుతుందని ఆయన తెలిపారు. డయల్ యువర్ కమిషనర్, స్పందన కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.


ధాన్యాన్ని పరిశీలిస్తున్న వరుపుల సత్యప్రభ

తడిసిన ధాన్యం పరిశీలన

ప్రజాశక్తి-రౌతులపూడి

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రతిపాడు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరుపుల సత్యప్రభ ఆదివారం పరిశీలించారు. ములగపూడిలో స్థానిక సర్పంచ్, మండల టిడిపి అధ్యక్షుడు సత్యనారాయణ, ఎంపిపి గంటిమల్ల రాజ్యలక్ష్మి, ఎంపిటిసి సోమరౌతు రవి తదితర నాయకులతో కలిసి ఆమె పరిశీలించారు ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో నిరంకుశ వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు. నష్టపోయిన ప్రతి రైతుకూ పంట నష్టపరిహారాన్ని మంజూరు చేసి తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు పైల సాంబశివరావు ఉన్నారు


పెద్దాపురంలో గంధోత్సవం ఊరేగింపు

ఘనంగా మహబూబ్ గంధోత్సవం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక కబడ్డీ వీధిలోని జండా సెంటర్ వద్ద హజరత్ మహబూబ్ సుభహాని జెండా 40వ గంధోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవంలో భాగంగా కురాన్ ఖానీ అనంతరం జెండా సెంటర్ నుంచి గంధోత్సవ ఊరేగింపు ప్రారంభించారు. ఈ ఊరేగింపులో పకీర్ల మేళా ఆధ్యాత్మిక కీర్తనలతో పట్టణ పరిధిలోని పలు ప్రాంతాల మీదుగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో సయ్యద్ జానీ, అబ్దుల్ రాజా, సయ్యద్ ఖాదర్, ముగ్బుల్ జానీ, పీల బాబు, ఎంఎం.ఆలీ, ఎండి షరీఫ్, ఎస్‌కె.బషీర్, సంధాని, ఎండి గౌస్, సయ్యద్ సర్దార్, మదీనా బాషా తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతులలో భాగంగా సోమవారం ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందనివిద్యుత్ శాఖ ఇఇ ఎవిఎన్‌డి.ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్, 11 కెవి లైన్‌లో మరమ్మతుల దష్ట్యా పట్టణ ప్రాంతంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని టౌన్ ట్రాన్స్ కో ఎఇ రమేష్ విజ్ఞప్తి చేశారు.

అంగన్‌వాడీ అమ్మలతో చిన్నారుల గళం

సమస్యలపై సమ్మె బాట పట్టిన అంగన్‌వాడలకు కేంద్రాల్లో పిల్లల తల్లిదండ్రులు బాసటగా నిలిచారు. పలు కేంద్రాల వద్ద తమకు అంగన్‌వాడీలే కావాలని వారికి మద్దతుగా నిలిచారు. అంగన్‌వాడీల సమ్మె ఆదివారం రోజుకు చేరుకుంది.

ప్రజాశక్తి-యంత్రాంగం

పెదపూడి మండల కేంద్రంలో లబ్ధిదారులు వారి చిన్నారులతో కలిసి అంగన్వాడీలు మద్దతుగా ఆందోళన చేపట్టారు. సిఐటియు నేత రాజేశ్వరి ఆధ్వర్యంలో అంగన్వాడీలు ఆందోళన కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని, లేకపోతే తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందన్నారు. మిరియాల రాజేశ్వరి, కనకదుర్గ, సత్యవతి, భారతి పాల్గొన్నారు.

పెద్దాపురం మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న సమ్మె శిబిరం వద్దకు అంగన్వాడీ కేంద్రాల సేవలు పొందుతున్న లబ్ధిదారులు వచ్చి అంగన్వాడీలకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా తాము ఎన్నో సేవలు పొందుతున్నామన్నారు. వారి సమస్యలను పరిష్కరించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు దాడి బేబీ మాట్లాడుతూ ఆరు రోజులుగా అంగన్వాడీలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదు సరి కదా నిర్బంధాలను ప్రయోగించి అణచివేయాలని చూస్తోందన్నారు. సమ్మె శిబిరం వద్దకు వచ్చి మద్దతు తెలిపిన తల్లులకు, మహిళలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమల, ఎస్తేరురాణి, నాగమణి, వరలక్ష్మి, ఫాతిమా, కుమారి, స్నేహ, వనకుమారి, వసంత, లోవకుమారి, లలిత, స్నేహలత, టిఎల్.పద్మావతి పాల్గొన్నారు.


పెద్దాపురంలో అంగన్‌వాడీలకు మద్దతుగా చిన్నారులతో పాల్గొన్న తల్లులు

తాళ్లరేవు సచివాలయాల సిబ్బందితో అంగన్వాడీ కేంద్రాలు నిర్వహించడం వల్ల తమ చిన్నారులు కేంద్రానికి వెళ్లడానికి ఇష్టపడడం లేదని, సచివాలయ సిబ్బంది వద్దని, అంగన్వాడీలే కావాలని విద్యార్థుల తల్లులు కాప శిరీష, రెడ్డి వెంకటలక్ష్మి, పద్మశ్రీ, మహాలక్ష్మి, లోవమ్మ తెలిపారు. అంగన్వాడీలకు ఆయా కేంద్రాల తల్లులు వారి చిన్నారులతో కలసి మద్దతుగా నిలిచారు. ప్రభుత్వం సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో కేంద్రాలు నిర్వహించడం తగదన్నారు. తమ అంగన్వాడీ టీచరు, ఆయా కావాలని పిల్లలు మారాం చేస్తున్నారని వారు తెలిపారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. సమ్మెకు టిడిపి నాయకులు మందాల గంగ సూర్యనారాయణ, ఉంగరాల వెంకటేశ్వరరావు మద్దతు తెలిపారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి వెంటనే సమ్మెను విరమింప చేయాలన్నారు. లేనియెడల టిడిపి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టేకుమూడి లక్ష్మణరావు, దూలిపూడి వెంకటరమణ, పొన్నమండ రామలక్ష్మి, నిమ్మకాయల మూర్తి, గంజా సూరిబాబు, కట్ట త్రిమూర్తులు, శ్రీను రాజు, కుడుపూడి రామకష్ణ, ప్రజా సంఘాల నాయకులు టి.ఈశ్వరరావు, వి.రాజు బాబు పాల్గొన్నారు.


తాళ్లరేవులో ప్లకార్డులతో నిరసనలో పాల్గొన్న అంగన్‌వాడీ చిన్నారులు, వారి తల్లులు


పిఠాపురంలో ప్లకార్డులతో చిన్నారులు

పిఠాపురం అంగన్వాడీ సెంటర్ల పిల్లల తల్లులు సమ్మె శిబిరం వద్ద తమ పిల్లలతో కలిసి వచ్చి మద్దతు తెలిపారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించి సెంటర్లు తిరిగి తెరుచుకునేలా చర్యలు చేపట్టాలని కోరారు. తమ బిడ్డల అలనా పాలనా చూసుకునే అంగన్వాడీలు వారి సమస్యలపై ఇలా రోడ్డుమీద ఆందోళన చేయడం బాధాకరమన్నారు. తొలుత సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె.అప్పలరాజు, ఎఐటియుసి నాయకులు శాఖా రామకృష్ణ మద్దతు తెలిపారు. డి.పద్మ, సిఐటియు నాయకులు కె.చిన్న, డి.తులసి, అమల, నాగగణిక, కమలా రాణి, గౌరీ, భవాని, నళిని పాల్గొన్నారు.

కాకినాడ అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి ఎం.రమణమ్మ అధ్యక్షతన శిబిరాన్ని ప్రారంభించారు. తొలుత ఎంఎల్‌షి షేక్ సాబ్జికి ఘనంగా నివాళులర్పించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజకుమార్, కోశాధికారి ఎం.రమణ, నగర అధ్యక్షుడు పి.వీరబాబు మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే న్యాయమైన అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలన్నారు. సమస్యలను పరిష్కరించే వరకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. పిడిఎఎం నాయకులు గంగరాజు, అయితాబత్తుల రామేశ్వరరావు, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చంద్రమళ్ల పద్మావతి నర్ల ఈశ్వరి, బిజెపి నాయకులు గట్టి సత్యనారాయణ, టిడిపి మాజీ ఎంఎల్‌ఎ పిల్లి అనంతలక్ష్మి అంగన్‌వాడీలకు మద్దతు ఇచ్చారు. శ్రీవల్లి, ఎ.సీతాదేవి, ఎం.ఆండాలు, కె.వసంత, వై.రమాదేవి, నాగమణి, డి.ప్రేమ వసుధ, లీలావతి పాల్గొన్నారు.

కాజులూరు అంగన్వాడీల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం తగదని కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు అన్నారు. కాజులూరు పంచాయతీ వద్ద సమ్మె శిబిరంలో ఆయన మాట్లాడారు. ఈ సమ్మెలో వరలక్ష్మి, హనుమావతి, అన్నవరం, మామిడి ప్రసన్న, జొన్నలగడ్డ సరోజిని, సలాది లక్ష్మి, నందికోళ్ల నాగమణి, శేషారత్నం పాల్గొన్నారు.

కరప శిబిరంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు దువ్వా శేషు బాబ్జి పాల్గొని మద్దతు తెలిపారు. ఎం.వీరవేణి, ఎస్.వరలక్ష్మి, నారాయణమ్మ, భవాని, కల్పలత, పి.లక్ష్మి, ఎ.దేవి, బి.మనోజ, సాయి దుర్గ, జ్యోతి సిఐటియు నాయకుడు రామ్‌ప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా సిజిఎం 11వ వార్షికోత్సవం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని తిరుపతి గ్రామంలో క్రిస్టియన్ గాస్పల్ మినిస్ట్రీస్ 11వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. సంస్థ ఫౌండర్ ట్రస్టీ నంగిన సామ్యూల్ సుదీప్ ఆధ్వర్యాన నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ సభలో కృష్ణా జిల్లా పెదలంక ఉజ్జీవ ప్రసంగికులు హోలీ టీమ్ డైరెక్టర్ జాన్ మంగాచార్యులు క్రీస్తు శాంతి సందేశం వినిపించారు. ఈ కార్యక్రమంలో సిజిఎం గౌరవాధ్యక్షుడు నంగిన సత్యానందం, శాంత కుమారి ప్రసంగించారు, ప్రముఖ గాయకులు సునీల్ సుజాత, నజరేత్ క్రైస్తవ గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో వంకా జాన్, జయ కుమార్, కిషోర్ కుమార్, జేమ్స్, నంగిన శాంతకుమారి, ప్రేమ లత, విశాల సుజాత, రాయవరపు సత్య, జాన్ మంగారావు పాల్గొన్నారు.


ప్రసంగిస్తున్న మంగాచార్యులు

దొరబాబు సమక్షంలో వైసిపిలో చేరికలు

ప్రజాశక్తి- సామర్లకోట రూరల్

రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విశేష కృషి చేస్తున్నారని ఆయనను ముఖ్యమంత్రిగా మరోసారి ఆశీర్వదించాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు పిలుపునిచ్చారు. ఆదివారం రాత్రి సామర్లకోట మండలం వెంకటకృష్ణ రాయపురంలో నిర్వహించిన కార్యక్రమంలో టిడిపి, జనసేన పార్టీల నుంచి 100 మంది నాయకులు వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా నిర్వహరించిన బహిరంగ సభలో దవులూరి దొరబాబు మాట్లాడారు. పార్టీల తారతమ్యం లేకుండా రాష్ట్రంలో ప్రతి కుటుంబానికీ వైసిపి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. వికె.రాయపురంలో ఇప్పటికే పలు సమస్యలను పరిష్కరించినట్టు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో స్థానికుడైన తనను గెలిపించి ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా కార్యదర్శి తలారి దొరబాబు, దవులూరి సుబ్బారావు, తలారి శ్రీలక్ష్మి దొరబాబు, గ్రామ సర్పంచ్ మోర్త పూర్ణిమ, ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, పెద్దాపురం జెడ్‌పిటిసి గవరసాని సూరిబాబు, నెక్కంటి సాయి ప్రసాద్, రాజు మోరంపూడి రంగా, ఆవాల లక్ష్మీనారాయణ, కొప్పిరెడ్డి రాధాకృష్ణ, ఎలిసెట్టి నరేష్, ఆవాల రాజేశ్వరి లక్ష్మీనారాయణ, ఊబా జాన్ మోజెస్, గంగిరెడ్డి కృష్ణమూర్తి, మద్దాల శ్రీను, సేపేని సురేష్, సంగినీడి భవనారాయణ పాల్గొన్నారు.


పార్టీలో చేరిన వారితో దవులూరి దొరబాబు తదితరులు

అంగన్‌వాడీలకు లబ్ధిదారులు మద్దతు

6వ రోజుకు చేరిన నిరవధిక సమ్మె

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. ఈ సమ్మె ఆదివారం నాటికి ఆరోరోజుకు చేరుకుంది. అంగన్‌వాడీల సమ్మెకు లబ్ధిదారులు మద్దతు తెలిపారు. చిన్నారులతో కలిసి తల్లులు సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్.మాణిక్యమ్మ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు పిలిచి డిమాండ్స్ నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని తీవ్రంగా విమర్శించారు అన్ని రకాల నిత్యావసర వస్తువులు ధరలు పెరుగుతున్నాయని, వాటిని నియంత్రించడంలో


పెరవలిలో చిన్నారుల తల్లులతో కలిసి నిరసన

ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. మరోపక్క ప్రభుత్వమే గ్యాస్, విద్యుత్, బస్, ఛార్జీలను పెంచేస్తోందన్నారు. ఏళ్ల తరబడి పనిచేస్తున్నా ఉద్యోగ భద్రత లేదన్నారు. ప్రభుత్వం ఇచ్చే వేతనాలతో కనీస అవసరాలు కూడా తీరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మెనూ ఛార్జీలను పెంచాలన్నారు. ప్రభుత్వం లబ్ధిదారుల సంక్షేమానికి కంటే ప్రచారానికే ప్రాధాన్యత ఇస్తుందని విమర్శించారు. తెలంగాణాకంటే అందనంగా వేతనం చెల్లిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీలకు గ్రాడ్యుటీ ఇవ్వాలని, టిఎ బిల్లులు తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆయాల ప్రమోషన్లకు వయోపరిమితిని 50ఏళ్లకు పెంచాలన్నారు. రాజకీయ జోక్యాన్ని నివారించాలని, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించి వేతనాలు, ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఫేస్ యాప్‌ను రద్దు చేయాలన్నారు. కారుణ్య నియామకాలు చేపట్టాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5లక్షలు చెల్లించి, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలన్నారు. వివిధ గ్రామాల్లో లబ్ధిదారులతో కలిసి అంగన్‌వాడీ కేంద్రాల వద్ద వారు నిరసనలు తెలిపారు. కొవ్వూరు ఆర్‌డిఒ కార్యాలయం వద్ద లబ్ధిదారులతో కలిసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు ప్రాజెక్టు నాయకులు వసంతాడ శ్రీదేవి, సిహెచ్.దుర్గాభవాని,


నల్లజర్లలో నిరసన తెలుపుతున్న లబ్ధిదారులు

బి.పద్మజ, ఎ.నరసమాంబ, ఎన్.శాంతకుమారి, వి.మధురవల్లి, డి.అమరావతి, ఎం.మంగతాయారు తదితరులు పాల్గొన్నారు. **నల్లజర్ల** మండలం అచ్చన్నపాలెం ఎస్‌సి కాలనీ వద్ద అంగన్‌వాడీ కేంద్రం వద్ద స్థానికులతో కలిసి అంగన్‌వాడీలు డి.వెంకటరత్నం నిరసన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీల సమ్మెకు మహిళలంతా సంఘీభావం తెలిపారు. **పెరవలి** ఐసిడిసి ప్రాజెక్టు పరిధిలో ఉన్న 65 అంగన్‌వాడీ సెంటర్ల వద్ద పిల్లల తల్లులతో సమావేశం నిర్వహించారు. సమ్మెకు దారితీసిన ఘటనలను అంగన్‌వాడీలు వారికి వివరించారు. తల్లుల మద్దతు కోరారు. ప్రాజెక్ట్ నాయకులు దుర్గ రామలక్ష్మి, శ్రీదుర్గ, కన్యాకుమారి, లక్ష్మీదుర్గ, విజయ, పుణ్యవతి, జ్యోతి, నాగలక్ష్మి, రాణి, కృష్ణవేణి, విశాలి, బి.శాంతకుమారి బి.నాగవేణి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రసాద్

పార్టీ బలపేతానికి కృషి : ప్రసాద్

ప్రజాశక్తి - పెరవలి

జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆ పార్టీ నిడదవోలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి భోగవల్లి ప్రసాద్ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం సమీపంలో దీపిక ఫంక్షన్ హాల్లో ఆదివారం జన సైనికుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కానూరు కొండాలమ్మ గుడి వద్ద ఆయనకు ఘన స్వాగతం పలికారు బైకు ర్యాలీగా ప్రసాద్‌ను కళ్యాణ మండపానికి తీసుకొచ్చారు. ఆయన మాట్లాడుతూ నియోజవర్గంలో పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. పార్టీలో అందరూ సమానమేనన్నారు. విభేదాలు పక్కనపెట్టి అందరూ పవన్‌కళ్యాణ్‌ను సిఎం చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రియా సౌజన్య, మండల అధ్యక్షుడు పిప్పర రవికుమార్, నిడదవోలు మండలం అధ్యక్షుడు పోలిరెడ్డి వెంకటరత్నం, ఉండ్రాజవరం అధ్యక్షుడు కాకర్ల నాని, పాలా సత్యవీరస్వామి ఎంపిటిసిలు కోటిపల్లి దేవికారాణి, ఆకుల అనంతలక్ష్మి, గుడాల రంగారావు కోలా లక్ష్మీపార్వతి, జనసేన నాయకులు పి.సూర్యనాగేశ్వరరావు, ప్రత్తిపాటి ప్రసాద్, మాజీ ఎంపిపి కోటిపల్లి మురళీకృష్ణ, కోలా సీతయ్యనాయుడు, చినబాబు, నందిప శ్రీనివాసచక్రవర్తి, జి.ముసలయ్య పాల్గొన్నారు

కె.సావరంలో 'గడప గడపకూ'

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని కె.సావరంలో ఆదివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు ఎంఎల్ఎ జి.శ్రీనివాస్‌నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఆయన ఇంటింటా తిరిగి ప్రజలకు వివరించారు. వాటి అమలు తీరుపై ఆరా తీశారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి, చివటం, పాలంగి, కె.సావరం పిఎసిఎస్ అధ్యక్షులు కొఠారు సత్యనారాయణ, నాగిరెడ్డి వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎమ్‌డి. హసన్ జానీ, సచివాలయ కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది, గృహసారథులు, వాలంటీర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానిక కృషి

గోపాలపురం : ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆర్యవైశ్య సంఘం నూతన జిల్లా అధ్యక్షులు వెలగా శ్రీరామ్మూర్తి అన్నారు. జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన ఆయనకు జిల్లా నాయకులు అందజేశారు. శ్రీరామ్మూర్తి ఎన్నిక పట్ల వైసిపి నాయకులు, ఆర్యవైశ్య సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన్ని సత్కరించారు.

షష్ఠి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

ఉండ్రాజవరం : సుబ్రహ్మణ్యం షష్టికి ఉండ్రాజవరం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం సిద్ధమైంది. ఆలయాలన్ని విద్యుత్ దీపాలు, మామిడి తోరణాలు, అరటి చెట్లతో అలంకరించారు. ఆదివారం రాత్రి కళ్యాణం, సోమవారం తెల్లవారుజాము తీర్థం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. డొక్కా సీతమ్మ జ్ఞాపకార్థం భక్తులకు, ఉండ్రాజవరం జనసేన పార్టీ, వార్డు సభ్యులు వాకాటి వరప్రసాద్ ఆధ్వర్యంలో అన్నదానం చేస్తారని తెలిపారు.

వైసిపి పాలనకు చరమగీతం పాడాలి

ప్రజాశక్తి - గోపాలపురం

వైసిపి నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు పిలుపునిచ్చారు. ఆదివారం గోపాలపురంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈనెల 24న గోపాలపురం నియోజక వర్గం విస్తృత స్థాయి సమావేశం జరుగుతుందని తెలిపారు. సమావేశం ప్రాధాన్యత, విధివిధనాలను వివరించారు. ఈ సందర్భంగా సువర్ణరాజు మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు ఆదేశించిన ప్రకారం జనసేన, టిడిపి పొత్తు, ఉమ్మడి ప్రణాళికపై చర్చ ఉంటుందన్నారు. అంగన్‌వాడీలు, ఆశాలపై జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 24న దేవరపల్లి, గోపాలపురంలో పార్టీ కార్యాలయాలు, స్తూపాలను జిల్లా అధ్యక్షులు ప్రారంభిస్తారన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవింద రావు, పార్టీ ప్రధాన కార్యదర్శి కరటం సాయి, పార్టీ పెద్దలు బొలిశెట్టి శ్రీను, సూరి పలువురు పాల్గొన్నారు.

పశువుల దాణా పంపిణీ

ప్రజాశక్తి -కొవ్వూరు రూరల్, పెరవలి

కొవ్వూరు నియోజక వర్గ పరిధిలో రూ.12 లక్షల విలువైన పశువుల దాణాను హోం మంత్రి డాక్టర్ తానేటి వనిత పాడి రైతులకుఅ ందించారు. ఆదివారం స్థానిక పశు వైద్యశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. తుపాను కారణంగా పశువుల కోసం ప్రభుత్వం ఉచితంగా దాణాను పంపిణీ చేస్తుందన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రూ .12 లక్షల విలువైన 75 టన్నులు పశు దాణాను చాగల్లు, కొవ్వూరు, తాళ్లపూడి మండలాలకు అందించామన్నారు. 300 మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ ఎస్‌జిటి.సత్యగోవింద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మున్సిపల్ చైర్ పర్సన్ బావన రత్నకుమారి, జిల్లా పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు డాక్టర్ జి.రాధాకృష్ణ, ప్రాంతీయ పశు వైద్యశాల, కొవ్వూరు సహాయ సంచాలకులు డాక్టర్ ఎ.వెంకటరెడ్డి , స్థానిక ప్రజా ప్రతినిధులు ఏ. దొరయ్య, ఉప్పులూరి సూరిబాబు పాల్గొన్నారు.

పెరవలి మండలం ముక్కామల, ఖండవల్లిలో పశు వైద్యశాలల వద్ద దాణా పంపిణీని ఎంపిపి కె.సీతారాంప్రసాద్, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రాధాకృష్ణ చేపట్టారు. ఒక్కొక్క రైతుకు 50 కేజీలు చొప్పున అందించారు. అనంతరం రాధాకృష్ణ మాట్లాడుతూ పాడి రైతుల ఇబ్బందుల దృష్ట్యా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా దాణాను అందిస్తుందన్నారు. ఎంపిపి మాట్లాడుతూ తుపాను ప్రభావితం ప్రాంతాల్లో పశుసంవర్ధక శాఖ అధికారులు పశు వైద్యులు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. పెరవలి వెటర్నరీ హాస్పిటల్ వైద్యుడు వానపల్లి చరణ్ ఫణీంద్ర


కొవ్వూరులో దాణాను పంపిణీ చేస్తున మంత్రి వనిత

మాట్లాడుతూ దాణాను రోజుకు ఐదు కేజీలు వంతున 10 రోజులపాటు అందించొచ్చన్నారు. ఖండవల్లిలో రూ.3 లక్షలు విలువచేసే 16 టన్నుల పశువుల దాణాను 320 మందికి, ముక్కామలలో రూ.1.66లక్షల విలువ చేసే పశువుల దాణాను 180 మందికి అందించామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేతా త్రిమూర్తులు వైస్ ఎంపిపి వేంద్ర శ్రీనివాస్, ఎంపిటిసి సభ్యులు గండేపల్లి రామకృష్ణ వెటర్నరీ ఆఫీసర్ ఎఆర్.సోమేశ్వరి, పాడి రైతులు పాల్గొన్నారు


మద్దతుగా పాల్గొన్న టిడిపి నాయకులు

4వ రోజుకు నిర్వాసితుల దీక్ష

ప్రజాశక్తి -గోకవరం

గోకవరం గ్రామ శివారు గంగాలమ్మ అమ్మవారి గుడి సమీపంలో పోలవరం నిర్వాసితులు చేపట్టిన నిరసన దీక్షలు ఆదివారం నాటికి 4వ రోజుకు చేరాయి. ఈ దీక్షలకు టిడిపి మండల నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన వారి జీవితాలు అగమ్య గోచరంగా మారాయన్నారు. వారికి న్యాయం చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పోలవరం నిర్వాసితుల డిమాండ్లను ఈ ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని నిర్వాసితులకు తరుపున టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మంగరౌతు రామకృష్ణ, జడ్‌పిటిసి మాజీ సభ్యులు పాలూరి బోసుబాబు, తెలుగు యువత అధ్యక్షులు గుండా శివప్రసాద్, ఇన్‌ఛార్జి చంటి, ఐటిడిపి ఛాంపియన్ ఉంగరాల గణేష్, మండల ఉపాధ్యక్షులు సిద్ధ సత్యనారాయణ, ఎం.చిన్నసుబ్బారావు, కొండలరావు, నారాయణ, సుబ్రహ్మణ్యం, వెంకన్నదొర, భద్రం, వరలక్ష్మి పాల్గొన్నారు.

ఉత్సాహంగా టెన్నిస్ పోటీలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఆదివారం అంతర కళాశాల టెన్నిస్ పోటీలు ఉత్సాభహంతా జరిగాయని ప్రిన్సిపల్ కె.రామచంద్రరావు తెలిపారు. ఈ పోటీల్లో నన్నయ విశ్వ విద్యాలయం పరిధిలోని మూడు కళాశాలలకు చెందిన ఏడుగురు పాల్గొన్నారు. విశ్వవిద్యాలయ స్థాయి పోటీలకు నన్నయ జట్టు ఐదుగురితో ఎంపిక చేశారు. ఈ పోటీలకు వైస్ ప్రిన్సిపల్ పిఎస్.శాస్త్రి అధ్యక్షత వహించారు. దీనిలో ఆర్ట్స్ కళాశాల అలూమినీ అసోసియేషన్ అధ్యక్షులు ముళ్ళ మాధవ్, సెక్రటరీ జి.సుధాకర్, టెన్నిస్ అసోసియేషన్ సెక్రటరీ ఎం.బాలకృష్ణ, క్రీడా విభాగాధిపతి, ఎం.ప్రసాద్, పీడీలు పివివి.లక్ష్మి, పి.విజయ్ పాల్గొన్నారు.

విద్యుత్ పొదుపుపై కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జాతీయ విద్యుత్ పొదుపు వారోత్సవాల్లో భాగంగా ఆదివారం కరపత్రాల పంపిణీ చేశామని ఎస్ఇ(ఆపరేషన్స్) టివిఎస్ఎన్.మూర్తి తెలిపారు. కాకినాడ డివిజన్ పరిధిలో జాతీయ విద్యుత్ పొదుపు వారోత్సవాల్లో భాగంగా కాకినాడ నగరంలో, రామచంద్రపురం డివిజన్ పరిధిలోని రామచంద్రపురం, కపిలేశ్వరపురం, కె.గంగవరం మండలాల్లో కరపత్రాల పంపిణీ చేసి ప్రజలకు అవగాహన కల్పించామని తెలిపారు.

ఘనంగా పెన్షనర్ల దినోత్సవం

ప్రజాశక్తి- గోకవరం

గోకవరంలో ఆదివారం పెన్షనర్ల దినోత్సవం పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బత్తుల మంగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిఎస్.నకారా పెన్షనర్ల కోసం ఎన్నో పోరాటాలు చేశారన్నారు. కోర్టులు తిరిగి విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ వచ్చేలా చూశారన్నారు. ఆ మహనీయుడు చేసిన కషి ఫలితంగా నేడు విశ్రాంత ఉద్యోగులు సంతోషకరమైన జీవితాన్ని గడుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గండి రామకృష్ణ, రామారావు, సిద్దులు వాసు, వై.మాధవరావు, చింతల శివపెరుమళ్ల, గొర్ల రమణ, వాసుదేవ్, సుబ్బారావు పాల్గొన్నారు.

అర్జునుడుకు నెహ్రూ పరామర్శ

ప్రజాశక్తి -గోకవరం

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన గంగపాలెం గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు ముక్క అర్జునుడును టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఆదివారం పరామర్శించారు. ఆయన ఆరోగ్యంపై ఆరా తీశారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నెహ్రూ వెంట టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి ఉంగరాల రాము తదితరులున్నారు.

కొత్త ఫీచర్లతో నేడు ఆరోగ్యశ్రీ ప్రారంభం

జిల్లా వైద్య శాఖాధికారి కె.వెంకటేశ్వరరావు





ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించదని, కొత్త ఫీచర్లతో నేడు పునఃప్రారంభం చేయనున్నాయని జిల్లా వైద్య అధికారి కె.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నేడు ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. అదే విధంగా జిల్లా, నియోజకవర్గ స్థాయిల్లో ఈ కార్యక్రమం నిర్వహించేందుకు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కసరత్తు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కానున్నారు. ఈ సందర్భంగా వైద్య శాఖ ఉన్నతాధికారి కె.వెంకటేశ్వరరావును ప్రజాశక్తి పలరించింది. ఈ సందర్భంగా ఆయన వివరాలు తెలిపారు.

ఆరోగ్యశ్రీ పరిమితి ఎంతకు పెంచారు.

ఆరోగ్యశ్రీ పరిమితి గతంలో రూ.5 లక్షల వరకూ ఉండేది. ప్రస్తుత అవసరాల రీత్యా ప్రజలకు మరింత అందుబాటులోకి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ పరిమితిని రూ.25 లక్షల వరకూ పెంచుతూ నిర్ణయించింది. నేటి నుంచే నూతన విధానం అమల్లోకి రానుంది. ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టనున్నాము. ఆరోగ్యశ్రీలో గతలో 1,059 రకాల సేవలు మాత్రమే ఉండేవి. ప్రజల అవసరాల రీత్యా ప్రభుత్వం మరో 2,198 సేవలను జోడించింది. వెరసి 3257 రకాల వైద్య చికిత్సలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

నూతన సేవలు పొందడం ఎలా, ఎలా ఉండబోతున్నాయి..

సులభతరంగా ఆరోగ్యశ్రీ సేవలు పొందేలా ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికలను అమలు చేయనున్నాము. 104 కాల్ సెంటర్‌కు కాల్ చేసి వివరాలు నమోదు చేయించుకోవచ్చు. విలేజ్ క్లినిక్‌ల ద్వారా, 108 అంబులెన్స్‌ల ద్వారా లేదా ఫ్యామిలీ డాక్టరు ద్వారా పిహెచ్‌సిల ద్వారా ఆరోగ్య శ్రీ సేవలు పొందేలా కార్యచరణ రూపొందించాము. రూ.5 లక్షల ఆదాయం ఉన్న కుటుంబాలన్నింటికీ ఆరోగ్య శ్రీ పథకం అర్హత లభిస్తుంది. ఆరోగ్య శ్రీ ద్వారా ఉచిత అడ్మిషన్, డాక్టర్‌తో సంప్రదింపులు, నర్సింగ్‌సేవలు, అవసరమైన ఆధునిక వైద్య పరీక్షలు, ఉచితంగా మందులు, ఆపరేషన్స్, ఆపరేషన్స్‌కు అవసరమైన ఇంప్లాంట్లు, టిఫిన్, రెండుపూటలా భోజనం, డిశ్చార్జ్ సమయంలో మందులను అందజేయనున్నాము. అనంతరం రెస్ట్‌పిరియడ్‌కు అవసరం అయ్యే ఖర్చు నిమిత్తం ఆరోగ్య ఆసరాగా నగదును బ్యాంక్ అకౌంట్‌లోజమ చేయనున్నాము. వైద్యం అనంతరం ఇంటికి వెళ్లేందుకు రవాణా ఖర్చులు రూ.300 చెల్లింపు

ఆరోగ్య సురక్ష క్యాంపులో వైద్యం చేయించుకున్న వ్యక్తి తిరిగి ఒక నెల తర్వాత చెకప్‌కు డాక్టరు వద్దకు వచ్చి వెళ్లేందుకు రవాణా ఖర్చుకింద రూ.300 చెల్లించనున్నాము. ఆరోగ్య సురక్ష క్యాంపులో చికిత్స పొందుతున్న వారికి మందులు సరిగా అందుతున్నాయా..? లేదా..? అనే అంశాన్ని ఎప్పటికపుడు పర్యవేక్షణ చేపట్టనున్నాం. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు మందులు పంపించేందుకు పోస్టల్ శాఖతో ఒప్పందం కుదుర్చుకుని, సెంట్రల్ డ్రగ్ స్టోర్ నుంచి పోస్టల్ ద్వారా విలేజ్ క్లినిక్‌లకు పంపించి అక్కడి రోగులకు అందించేలా చర్యలు చేపడుతున్నాము. ఈ సేవలకు ఎటువంటి ఫీజులు చెల్లించనవసరం లేదు.

ఆరోగ్యశ్రీ సేవలపై నేటి నుంచి ఇంటింటికీ ప్రచార కార్యక్రమం చేపట్టనున్నాం. జిల్లాలోని 19 మండలాల్లో 56 పిహెచ్‌సిలు ఉన్నాయి. ఎఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు ఇంటింటికీ వెళ్లి ఆరోగ్యశ్రీ పథకం గురించి అవగాహన కల్పిస్తూ కార్డుల పంపిణీ చేయటతో పాటు కరపత్రాలను చదివి వివరిస్తారు. ప్రతి ఇంటిలో ఒకరికి ఆరోగ్యశ్రీ యాప్ డౌన్‌లోడ్ చేసి ఆరోగ్యశ్రీ సేవలందించే ఆస్పత్రుల వివరాలను తెలియజేస్తాము. ఈ నేపథ్యంలో ఎఎన్‌ఎం, ఎంహెచ్‌ఎల్‌పిలకు శిక్షణ ఇస్తున్నాము.

యానాం కార్మికులకు భద్రత కరువు

ప్రజాశక్తి - యానాం

యానాం పరిధిలో ఉన్న పలు పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు భద్రత కరువైందని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్ అన్నారు. దరియాలతిప్పలోని రుంగ్ట ఇరిగేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌లో పని చేస్తున్న కార్మికుడు ఈశ్వరరావుకు వేలు కట్ అయిందన్నారు. ఈ మధ్యకాలంలో ఇద్దరు కార్మికులు ప్రమాదానికి గురయ్యారన్నారు. సూర్య పోలీ క్లినిక్ హాస్పిటల్లో వేలుకి సర్జరీ చేయించామని తెలిపారు. యాజమాన్యం నిర్లక్ష్యంగా ఉండటం వల్ల ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని, కార్మికులు చేయాల్సిన పని కాకుండా అనుభవం లేని ఇతర పనులు చేయించడం వల్లే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. ఎక్కువ పనిని తక్కువ కార్మికులతో చేయిస్తున్నారన్నారు. ప్రమాదాలు జరగకుండా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని లేనియెడల ఫ్యాక్టరీ వద్ద నిరసన చేపడతామని తెలిపారు.

క్రిస్మస్ వేడుకలకు ఎంఎల్ఎ ఏర్పాట్లు

ప్రజాశక్తి - యానాం

ఈ నెల 20న పట్టణంలో క్రిస్మస్ వేడుకలను నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఆదివారం ఒక ప్రకటలో తెలిపారు. స్థానిక బెజవాడ గార్డెన్స్‌లో ఎంఎల్ఎ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన స్థలంలో సాయంత్రం 4 గంటల నుంచి క్రిస్మస్ వేడుకలు జరుగుతాయన్నారు. క్రిస్మస్ సందేశాన్ని సివైఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బిహెచ్‌పి.మూర్తిరాజు, హెర్మోన్ మినిస్ట్రీస్ పాస్టర్ డాక్టర్ ఎం.జోషప్ కిషోర్ వినిపిస్తారని చెప్పారు. నియోజకవర్గ పరిధిలోని క్రైస్తవులు వేడుకలకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



సైన్ బోర్డును ప్రారంభిస్తున్న ప్రిన్సిపల్ ప్రకాశరావు

నవోదయ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి - యానాం

యానాం జవహర్ నవోదయ విద్యాలయలో చదువుకుని దేశ విదేశాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ప్రిన్సిపల్ టివిఎస్.ప్రకాశరావు అధ్యక్షతన ఆదివారం ఉత్సాహంగా నిర్వహించారు. 1988 నుంచి చదువుకున్న సుమారు 120 మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. వారితో ప్రిన్సిపల్ ప్రకాశరావు మాట్లాడుతూ వివిధ రంగాల్లో విద్యార్థులు సాధించిన ప్రగతిని వివరించారు. నేటి యువత తన శక్తి సామర్థ్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. విద్యార్థుల రాకతో విద్యాలయలో పండగ వాతావరణం కనిపించిందని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఐ లవ్ యు జెఎన్‌వి సెల్ఫీ సైన్ బోర్డును ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తాము సాధించిన విజయాలను మిగతా విద్యార్థులతో పంచుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ వైస్ ప్రిన్సిపల్ ఎస్‌కె.బేగం, విశ్రాంతి తెలుగు ఉపాధ్యాయులు ఆర్‌వి.శర్మ పాల్గొన్నారు.

రౌతులపూడిలో ఎంఎల్ఎ పర్వత పర్యటన

ప్రజాశక్తి-రౌతులపూడి

మండలంలోని రౌతులపూడి, బలరాంపురంలో పలు కార్యక్రమాల్లో ప్రత్తిపాడు ఎంఎల్ఎ పర్వత శ్రీపూర్ణచంద్ర ప్రసాద్ ఆదివారం పర్యటించారు. స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆయన వెంట వైసిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

జనసేన పార్టీలో పలువురి చేరిక

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

సామర్లకోట 9వ వార్డ్ పెన్షన్ లైన్‌లో సుమారు 50 మంది కామిరెడ్డి సాయి నాయుడు అధ్వర్యంలో ఆదివారం జనసేన పార్టీలో చేరారు. వీరికి జనసేన పార్టీ పెద్దాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి తుమ్మల వీరాస్వామి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పిట్టా జానకి రామారావు, సరోజ్ వాసు, నాయకులు మంచెం సాయి, నాయుడు బుచ్చిరాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి, జనసేన హామీలు నమ్మొద్దు

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

ప్రజాస్పందన లేని టిడిపి, జనసేన పార్టీల కల్లబొల్లి హామీలు నమ్మి మోసపోవద్దని హౌసింగ్ చైర్మన్, వైసిపి పెద్దాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు అన్నారు. చెప్పారు. ఆదివారం సామర్లకోట ఆరో వార్డు సచివాలయం-2 పరిధిలో గడపగడపకూ వైసిపి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వార్డులోని ప్రజలు హౌసింగ్ చైర్మన్ దొరబాబుకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ అధికారంలో ఉన్న చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన మేనిఫెస్టో హామీలను గాలికి వదిలి, జగన్ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు చూసి శ్రీలంకలా రాష్ట్రం దివాలా తీస్తుందని చెప్పి, తాజాగా ఎన్నికలు వచ్చేసరికి మాట మార్చి సంక్షేమ పథకాలు మరిన్ని అందిస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు పవన్ మాటలు నమ్మి మహిళలు మోసపోవద్దని దొరబాబు సూచించారు. నాలుగున్నరేళ్లుగా వైసిపి ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందుతున్న సంక్షేమ సేవలపై దొరబాబు ప్రజలని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పిట్టా సత్యనారాయణ, పాలిక కుసుమ చంటిబాబు, పార్టీ నాయకులు ఇరుసుమళ్ల సాయి, మగాపు గోపి, సల్లూరి కల్యాణ్ పాల్గొన్నారు.

ఆదిత్యలో ముగిసిన అథ్లెటిక్స్ పోటీలు

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ ప్రాంగణంలో కాకినాడ జెఎన్‌టియుకె సెంట్రల్ జోన్ పరిధిలోని కళాశాలల 'అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ 2023-2024' పోటీలు విజయవంతంగా ముగిశాయి. అత్యధిక విభాగాలలో ఆదిత్య విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పలు మెడల్స్ సాధించారు. మెన్, ఉమెన్, ఓవరాల్ ఛాంప్‌గా ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల నిలిచింది. ఈ సందర్భంగా బహుమతి ప్రధాన కార్యక్రమంలో ఆదిత్య విద్యా సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్.సతీష్ రెడ్డి, జెఎన్‌టియుకె స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ డాక్టర్ జి.శ్యామ్ కుమార్ విజేతలకు మెమెంటోలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. డీన్ జెడి.వెంకటేష్, ఈవెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.వి.ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. అథ్లెటిక్స్ విభాగంలో వివిధ పోటీలలో పాల్గొనేందుకు జెఎన్‌టియుకె సెంట్రల్ జోన్ పరిధిలోని వివిధ కళాశాలలకు చెందిన 238 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఎన్.సతీష్ రెడ్డి మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తితో పోటీలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ అభినందనలు తెలిపారు. విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్స్, క్రీడాకారులు పాల్గొన్నారు.

పింఛను పొందడం ప్రాథమిక హక్కు

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

ఏళ్ల తరబడి జీవితాన్ని వృత్తికే అంకితం చేసిన అనంతరం శేష జీవితాన్ని ఆనందంగా గడిపేందుకు సామాజిక భద్రత రీత్యా పింఛను పొందడం ఒక ప్రాథమిక హక్కు అని విద్యుత్ శాఖ రిటైర్డ్ ఎస్ఇ అడ్డాల వీరభద్రరావు పేర్కొన్నారు. రమణయ్యపేట ఎపిఐఐసి కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ పింఛనుదారుల దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధాప్యంలో పలు రకాల అనారోగ్యాలు, రుగ్మతలు సంభవిస్తాయని, పింఛన్ సౌకర్యం ఉంటే భద్రత ఏర్పడుతుందని చెప్పారు. ఇది ఎవరి దయాదాక్షిణ్యాలపై ఇచ్చేది కాదని సుప్రీంకోర్టులో 1980లో నకారా కేసు వేశారని తెలిపారు. 1982 డిసెంబర్ 17న ఉద్యోగులకు అనుగుణంగా సుప్రీంకోర్టు తీర్పునివ్వడంతో ఈరోజును పింఛనుదారుల దినోత్సవంగా జరుపుకుంటున్నామని చెప్పారు. ఈ సందర్భంగా అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో పింఛనుదారులైన అడ్డాల వీరభద్రరావు దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాయల వెంకటేశ్వరరావు, డాక్టర్ అడ్డాల సత్యనారాయణ, న్యాయవాది యనల రామం, ఎస్.శ్రీనగేష్ పాల్గొన్నారు.

రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగుల సమ్మేళనం

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

ఆత్మీయ సమ్మేళనాల ద్వారా మన కుటుంబ సభ్యులకు భావి తరాలకు సైనికుల సేవలపై అవగాహన కలుగుతుందని పలువురు పేర్కొన్నారు. స్థానిక అన్నపూర్ణ కల్యాణ మండపంలో ఇండియన్ ఆర్మీ 201 ఇంజనీర్స్ రెజిమెంట్‌లో రిటైర్డ్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం బిక్కిన పరమేశ్వర సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్రంలో తొలిసారిగా సామర్లకోటలోనే రిటైర్డ్ ఆర్టీ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించినట్టు తెలిపారు. ఏటా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా భావితరాలకు మనం అందించిన సేవలపై అవగాహన కల్పించి ఉత్తేజపరచడానికి అవకాశం ఉంటుందని వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు తమ సర్వీసుల్లో అందించిన సేవలను గుర్తు చేసుకుని జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ రెడ్డి, తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఎపి, తెలంగాణ నుంచి రిటైర్డ్ ఉద్యోగులు కుటుంబ సమేతంగా హాజరయ్యారు.

100 మందికి దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి -కరప

కరప శివాలయం వీధిలో 100 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు తెలిపారు. ఆదివారం కాకినాడ వ్యాపారవేత్త మయూర్ జైన్ గుప్తా శీతాకాలం సందర్భంగా సమకూర్చిన దుప్పట్లను రెడ్డి వీరభద్రం దంపతులు, వారి కుమారుడు రెడ్డి గంగరాజు, కిరణ్ కుమార్ దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి రాముడు తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ సభను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర ముగింపు సభను విజయవంతం చేయాలని టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి కట్టా త్రిమూర్తులు అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు టేకుమూడి లక్ష్మణరావు, మందాల గంగ సూర్యనారాయణ మాట్లాడారు. ఈ నెల 20న విజయనగరం జిల్లా తగరపువలసలో లోకేష్ ముగింపు సభకు మండలం నుంచి వందలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ఐ.పోలవరం, కాట్రేనికోన, ముమ్మిడివరం మండలాల నుంచి తాళ్ళరేవుకు సుమారు వందలాదిగా నాయకులు, కార్యకర్తలు తరలిరానున్నారని చెప్పారు. తాళ్లరేవులో పార్టీ కార్యాలయం నుంచి 20వ తేదీ ఉదయం 10 గంటలకు నియోజవర్గ ఇన్చార్జి దాట్ల సుబ్బరాజు నాయకత్వంలో వాహనాల్లో తరలి వెళ్లడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు పాల్గొన్నారు.